## నింగినంటిన బంగారం ధరలు

భారత మార్కెట్‌లో బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో 10 గ్రాముల పసిడి ఏకంగా రూ.1,06,000 ఎగువన నమోదయ్యింది. అమెరికా అధిక టారిఫ్‌లకు తోడు డాలర్‌తో రూపాయి విలువ రికార్డ్ స్థాయిలో పతనం కావడం బంగారం ధరలకు ఆజ్యం పోస్తోంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.400 పెరిగి రూ.1,06,070కు చేరింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,05,200గా నమోదయ్యింది. గడిచిన ఏడు సెషన్లలో ఈ లోహం ధర ఏకంగా రూ.5,900 ఎగిసింది. 2024 డిసెంబర్ 31న రూ.78,950 వద్ద నమోదయిన బంగారం.. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు రూ.34.35 శాతం పెరిగింది.


# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వేల రూ.5/ - పేజీలు : 8 గురువారం 4 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# పంపకాల్లో తేడాలొచ్చే గొడవలు

- ఆ కుటుంబంలో చిచ్చుపెట్టింది దోపిడీ సొమ్మే.. మీ పంచాయితీలోకి మమ్మల్ని లాగకండి
- మాకు సంక్షేమ పథకాలు అమలుచేసే పని ఉంది
- కేసీఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- భద్రాద్రి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ముఖ్యమంత్రి

## నేను ఎవరి వెనకా లేను

- నాలుగు కోట్ల మంది ప్రజలకు తోడుంటా..
- ప్రాజెక్టులను అడ్డుకుంటే మరణశాసనం రాసుకున్నట్టే..
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ఖమ్మం/కొత్తగూడెం/చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి**

'నూట పది నెలలు అధికారంలో ఉండి.. నెలకు రూ.1,000 కోట్లకు తగ్గకుండా రూ.లక్ష కోట్లకు పైగా దోచుకున్నారు. పంపకాల్లో తేడాలు రావటంతో ఆయన పిల్లలు కత్తులతో పొడుచుకునే పరిస్థితికి వచ్చారు. ఏం సంతోషమయ్యా.. ఆ తండ్రికి? ఇల్లు, ఫాంహౌస్, వ్యాపారం.. ఇలా అన్నీ ఇచ్చినా పిల్లలకు ప్రశాంతత, ఆనందం ఇవ్వగలిగారా? దోపిడీ సొమ్ము ఇవాళ ఆ కుటుంబంలో చిచ్చుపెట్టింది. వారు కొట్లాడుకొంటూ... వారి వెనకాల మేమున్నామని అంటున్నారు' అని పరోక్షంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పంపకాల్లో పంచాయితీ వస్తే కుటుంబ పెద్ద లేదా కులపెద్ద దగ్గరికి వెళ్లాలి. మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగకండి. భారత రాష్ట్ర సమితి అనే పాములో కాలకూట విషముంది. తమను దోచుకునే అనకొండ అని 2023 డిసెంబరులోనే ఆ కాలనాగును ప్రజలు కట్టెతో కొట్టి చంపారు. చచ్చిన పామును కొట్టాల్సిన అవసరం మాకు లేదు. మాకు సంక్షేమ పథకాలు అమలుచేసే పని ఉంది" అని అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - మిగతా 2లో



## ఇక బ్రెడ్డు, బన్ను, చపాతీ, పరోటా చౌక

- వీటిపై ఉన్న 5%-%18 శాతం పన్ను ఎత్తివేత ఆరోగ్య, జీవిత బీమాపై పన్ను సున్నా
- గణనీయంగా తగ్గనున్న వాహన ధరలు
- ఎలక్ట్రిక్ వాహనాలపై 5శాతం పన్ను.. టూత్‌పేస్ట్, షాంపూలు, సబ్బులు, హెయిర్ ఆయిల్‌పై 5 శాతం
- సిగరెట్లు, గుట్కాలు, కూల్‌డ్రింక్స్ విలాస వస్తువులపై 40 శాతం
- రెండు శ్లాబుల విధానానికి ఏకగ్రీవ ఆమోదం
- ఈ నెల 22 నుంచి అమల్లోకి జీఎస్‌టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు

# కేంద్రం వల్లే యూరియా కొరత



- దేశమంతటా ఈ సమస్య ఉంది..
- 11 లక్షల టన్నులు అడిగితే.. 5 లక్షల టన్నులు ఇచ్చారు
- వరదలతో 2.5 లక్షల ఎకరాల్లో నష్టం
- ఢిల్లీలో మీడియాతో మంత్రి తుమ్మల
- వ్యవసాయ యంత్రాలపై 12% జీఎస్టీ తొలగించాలి
- కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్‌కు తుమ్మల విజ్ఞప్తి

**న్యూఢిల్లీ**


కేంద్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితోనే దేశవ్యాప్తంగా యూరియా కొరత నెలకొందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఎరువుల ఉత్పత్తిని పెంచకపోవటం వల్ల సమస్య పెరిగిపోయిందన్నారు. రాష్ట్రంలో సాగురంగంలో నెలకొన్న సమస్యలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఢిల్లీకి వచ్చిన మంత్రి తుమ్మల బుధవారం మీడియాతో మాట్లాడారు. చైనా నుంచి ఎర్రసముద్రం మీదుగా వచ్చే యూరియా రాకపోవడం వల్ల కొరత ఏర్పడిందన్నారు. - మిగతా 2లో



## భారత్‌కు ట్రంప్ మరోసారి భారీ షాక్!

- వాణిజ్య పరంగా భారత్‌పై మరింత ఒత్తిడి తెచ్చేలా ట్రంప్ ప్రయత్నాలు
- ఇప్పటికే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ఉత్పత్తుల విభాగంలో 50శాతం టారిఫ్
- విదేశీ సేవలపై కూడా వస్తువుల్లాగే టారిఫ్ విధించాలి అనే ఆలోచనలో ట్రంప్ ప్రభుత్వం

## రెండు వారాల్లోగా 18 కోట్లు కట్టండి



- జేపీ వెంచర్స్‌కు సుప్రీంకోర్టు షాక్
- 'ప్రతిమ', జీసీకేసీని ప్రతివాదులుగా చేర్చాలని ఆదేశం
- వైసీపీ హయాం ఇసుక అక్రమ తవ్వకాల కేసును విచారించిన బెంచ్
- అక్రమ తవ్వకాల విస్తీర్ణంలో ఇంత తేడానా?
- ప్రభుత్వం, పిటిషనర్ సమర్పించిన లెక్కలతీరుపై విస్మయం.. అఫిడవిట్ వేయాలని నిర్దేశం

# కలిసికట్టుగా సాగుదాం

- మనస్పర్థలు పక్కనబెట్టి పనిచేద్దాం
- కాంగ్రెస్ మోసాలు, బీజేపీ ముప్పును ప్రజలకు వివరించాలి
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- బీఆర్‌ఎస్‌లోకి మణుగూరు కాంగ్రెస్ నేతలు



**హైదరాబాద్**

పార్టీ నాయకులు, కార్యకర్తలు చిన్నచిన్న మనస్పర్థలు పక్కనపెట్టి కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటేందుకు కృషి చేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపునిచ్చారు. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవడం ద్వారానే రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడం సాధ్యమవుతుందని - మిగతా 2లో



## సామాన్యులకు ఊరటనిస్తూనే ఆర్థిక రంగం బలోపేతం

**జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందన**

**న్యూఢిల్లీ**

భారీ సంస్కరణలకు జీఎస్టీ మండలి ఆమోదం తెలపడంపై ప్రధాని మోదీ స్పందించారు. తాజా సంస్కరణలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. వ్యాపారం మరింత సరళతరమవుతుందని, చిరు వ్యాపారులకు మరింత ప్రయోజనం చేకూరుతుందన్నారు. సామాన్య ప్రజలకు ఊరటనిస్తూనే ఆర్థిక రంగాన్ని బలోపేతం చేసేలా కేంద్ర ప్రభుత్వం సంస్కరణలకు శ్రీకారం చుట్టిందంటూ ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సామాన్యులు, మధ్యతరగతి వారు, రైతులు, మహిళలు, యువత, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల వారికి ప్రయోజనం కలిగేలా - మిగతా 2లో

# బీఆర్‌ఎస్ హస్తగతానికి కుట్ర



- హరీశ్‌రావు, సంతోష్‌రావు కుట్ర చేస్తున్నారు
- మీడియా సమావేశంలో కల్వకుంట్ల కవిత
- హరీశ్, సంతోష్ మేక వన్నె పులులు..
- మా కుటుంబం, తెలంగాణ మంచి కోరుకునే వాళ్లు కాదు
- వాళ్లను పక్కన పెడితేనే పార్టీ బతికి బట్ట కడుతుంది
- నన్ను పార్టీ నుంచి బయటకు పంపి బలి చేశారు..ఇది ఇంతటితో ఆగదు

**హైదరాబాద్**

'బీఆర్‌ఎస్ పార్టీని హస్తగతం చేసుకునేందుకు హరీశ్‌రావు, సంతోష్‌రావు కుట్ర చేస్తున్నారు. అందులో భాగంగా నన్ను పార్టీ నుంచి బయటకు పంపారు..' అని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. 'నాన్నా.. దయచేసి మీ చుట్టూ ఏం జరుగుతోందో చూసుకోండి. నేను కూడా మీలా ముక్కుసూటి మనిషిని కాబట్టి నన్ను పార్టీ నుంచి బయటకు పంపి బలి చేశారు. రేపు మీకూ, రామన్నకు కూడా ఇలాంటి ప్రమాదమే పొంచి ఉంది..' అని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్ - మిగతా 2లో

# బీఆర్ఎస్ హస్తగతానికి కుట్ర

-మొదటిపేజీ తరువాయి

పార్టీ నుంచి తనను సస్పెండ్ చేసిన నేపథ్యంలో బుధవారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. పార్టీ ద్వారా తనకు లభించిన ఎమ్మెల్సీ పదవితో పాటు బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్‌పై సంచలనాత్మక ఆరోపణలు చేశారు. ముఖ్యాంశాలు ఆమె మాటల్లోనే..

**మా కుటుంబం బాగుండటం వారికిష్టం లేదు..**

కేసీఆర్, కేటీఆర్‌తో నాది కుటుంబ, రక్త సంబంధం. పదవులు, పార్టీతో ముడిపడిన బంధం కాదు. కానీ పార్టీలో ఉంటూ డబ్బులు సంపాదించుకుని వ్యక్తిగత లబ్ధి పొందాలని భావించే వ్యక్తులకు మేము బాగుండటం ఇష్టం లేదు. మా కుటుంబం విచ్ఛిన్నమైతేనే వారికి అధికారం వస్తుంది కాబట్టి నన్ను బయటకు నెట్టారు. ఇది ఇంతటితో ఆగదు అని దైవ సమానులు కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా.

**వారిళ్లల్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా?**

నాకు జన్మనిచ్చి, ప్రాణభిక్ష పెట్టిన నా తండ్రి చిటికెన వేలు పట్టుకుని తెలంగాణ ఉద్యమంలోకి వచ్చిన నేను సామాజిక తెలంగాణ కోరుకోవడం కొందరికి నచ్చలేదు. హరీశ్‌రావు, సంతోష్ నాపై పనికట్టుకుని సామాజిక తెలంగాణ పేరిట పార్టీ పెడుతున్నట్లు ప్రచారం చేశారు. హరీశ్, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా? నేను అక్రమ కేసుల్లో తీహార్ జైలులో ఐదు నెలల పాటు గడిపి బయటకు వచ్చిన తర్వాత 47 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ అనుమతితో గులాబీ కండువా కప్పుకుని అనేక ప్రజా సమస్యలు, అంశాలపై పోరాటం చేశా.

**వారిని ఎందుకు క్షమిస్తున్నారన్నదే నా ఆవేదన**

నా మీద జరుగుతున్న కుట్రల విషయంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించలేదు. మీ చెల్లి, మహిళా ఎమ్మెల్సీని అయిన నాపై కుట్రలు జరుగుతున్నాయంటే 'బేటా ఏమైంది?' అని నాకు ఫోన్ చేయరా? కేసీఆర్ నుంచి నేను స్పందన కోరుకోలేదు, కానీ మీరు స్పందించాలి కదా. రామన్నా.. నా మీద ఎవరేం చెప్పారో తెలియదు. నా ప్రాణం పోయినా కేసీఆర్, కేటీఆర్‌కు హాని జరగాలని కోరుకునే ఆడపిల్లను కాదు. ఎన్ని జన్మల పుణ్యముంటే కేసీఆర్ లాంటి తండ్రి నాకు దొరికాడు. కానీ పార్టీకి ద్రోహం చేస్తున్న వారిని ఎందుకు క్షమిస్తున్నారన్నదే నా ఆవేదన.

**రేవంత్‌తో అవగాహన వల్లే వారిపై కేసులు మాఫీ**

హరీశ్‌రావు, సంతోష్‌ల అవినీతి వల్లే మా నాన్న కేసీఆర్‌పై సీబీఐ విచారణ వచ్చింది. హైదరాబాద్%–% ఢిల్లీ విమాన ప్రయాణంలో సీఎం రేవంత్‌ను హరీశ్ కలిసి కాళ్లు పట్టుకున్న నాటి నుంచి మా కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు మొదలయ్యాయి. హరీశ్‌రావుకు సంబంధించిన పాల వ్యాపారం, రంగనాయక సాగర్ వద్ద భూ ఆక్రమణలు, మాజీ ఎంపీ సంతోష్‌పై మద్యం షాపుల కేసు తదితరాలన్నీ రేవంత్‌తో ఉన్న అవగాహన వల్లే తెరమరుగయ్యాయి. హరిత హారానికి నకిలీ కార్యక్రమం గ్రీన్ ఇండియా చాలెంజ్ పేరిట సినీ నటులను మోసపూరితంగా రప్పించి అటవీ భూములను కొల్లగొట్టేందుకు సంతోష్ ప్రయత్నించాడు.

**శ్రవణ్‌రావుతో కలిసి మా ఫోన్లు ట్యాప్ చేయించారు**

సాధారణ కుటుంబం నుంచి వచ్చిన సంతోష్ అనుచరుడు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మోకిలలో రూ.750 కోట్ల బ్లూఫిన్ విల్లా ప్రాజెక్టు చేస్తున్నారు. సంతోష్‌ను మరో ఎమ్మెల్సీ నవీన్‌రావు తన గురువుగా చెప్పుకుంటున్నాడు. ఏసీబీకి వీరి అడ్రస్‌లు దొరకడం లేదా? రేవంత్ ప్రభుత్వంపై బరిగీసి కొట్లాడుతున్నందుకే మా కుటుంబంపై కుట్రలు జరుగుతున్నాయి. శ్రవణ్‌రావుతో కలిసి హరీశ్‌రావు, సంతోష్.. నా సిబ్బందితో పాటు కేటీఆర్, కేసీఆర్ ఫోన్లను కూడా ట్యాప్ చేయించారు. హరీశ్, సంతోష్ మీతో బాగున్నట్లు నటించవచ్చు. కానీ వాళ్లు మన కుటుంబం, తెలంగాణ మంచి కోరుకునే వారు కాదు. వాళ్లను పక్కన పెట్టి కార్యకర్తలను అక్కున చేర్చుకుని ప్రజల్లోకి వెళ్తేనే పార్టీ బతికి బట్ట కడుతుంది.

**ట్రబుల్ షూటర్ కాదు.. బబుల్ షూటర్**

హరీశ్ టీఆర్ఎస్ ఆరంభం నుంచి లేరు. టీడీపీ నుంచి కేసీఆర్ రాజీనామా చేసి బయటకు వస్తున్న సమయంలో రూ.కోటిన్నరతో వ్యాపారం చేసుకునేందుకు వెళ్లారు. 10 నెలల తర్వాత తిరిగి వచ్చిన హరీశ్‌ను క్షమించిన కేసీఆర్.. ఆయన ఎమ్మెల్యే కాకమునుపే మంత్రి పదవి ఇచ్చారు. హరీశ్‌రావు ట్రబుల్ షూటర్ కాదు.. బబుల్ షూటర్. ఆయనే ట్రబుల్స్ సృష్టించి వాటిని పరిష్కరించినట్లు చెప్పుకుంటారు.

**కేసీఆర్, కేటీఆర్‌ను ఓడించాలని హరీశ్ చూశారు**

2018 అసెంబ్లీ ఎన్నికల్లో హరీశ్‌రావు 25 మంది ఎమ్మెల్యేలకు పార్టీ నిధితో పాటు అదనపు నిధులు కూడా ఇచ్చారు. కాళేశ్వరం అవినీతిలో సంపాదించిన సొమ్ముతో తన మనుషులు కొందరు ఎమ్మెల్యేలుగా ఉండాలనుకున్నారు. 2009లో కేటీఆర్‌ను ఓడించేందుకు హరీశ్ రూ.60 లక్షలు పంపారు. కేసీఆర్‌ను కూడా గజ్వేల్‌లో ఓడించాలని చూశారు. నిజామాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో ఎమ్మెల్యేలను ప్రభావితం చేసి నన్ను ఓడించారు. ఇలాంటి వారిని పక్కన పెట్టుకుని నన్ను బయటకు పంపితే పార్టీ బాగుపడుతుందా?

**రామన్నా ఆరడుగుల బుల్లెట్‌తో జాగ్రత్తగా ఉండండి..**

ఈ రోజు నన్ను గాయపరిచిన ఆరడుగుల బుల్లెట్..రేపు కేసీఆర్, కేటీఆర్‌లో ఎవరిని గాయపరుస్తుందో? రామన్నా జాగ్రత్తగా ఉండండి. హంపిలో భేటీ అయిన కొందరు నేతలు అవమానకరంగా మాట్లాడి కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచేందుకు సిద్ధమైన సందర్భంలో కేటీఆర్ చేతులు పట్టుకుని హరీశ్ బ్రతిమిలాడారు. అక్కడ మాట్లాడిన వారిని పార్టీ నుంచి బయటకు పంపారు. అందులో భాగంగానే ఈటల రాజేందర్ బయటకు వెళ్లారు. హరీశ్ వల్లే జగ్గారెడ్డి, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, రఘునందన్‌రావు, విజయశాంతి, విజయ రామారావు తదితరులు పార్టీ నుంచి బయటకు వెళ్లారు. దుబ్బాక, హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో హరీశ్ వల్లే బీఆర్ఎస్ ఓటమి పాలైంది.

**కొందరి ఒత్తిడి వల్లే సస్పెన్షన్**

పార్టీ ఉంటే ఎంత.. పోతే ఎంత? అని చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు. కంప్యూటర్‌లో బీఆర్ఎస్ హార్డ్‌వేర్ అయితే తెలంగాణ జాగృతి సాఫ్ట్‌వేర్. తెలంగాణ జాగృతి ద్వారా పార్టీ అభివృద్ధిలో నా కంట్రిబ్యూషన్ ఉంది. కేసీఆర్‌పై కొందరు ఒత్తిడి తెచ్చి నన్ను సస్పెండ్ చేయించారని నమ్ముతున్నా. కేసీఆర్ నిర్ణయాన్ని శిరసావహిస్తా. అయితే నా లేఖను లీక్‌ను లీక్ చేసిన వారిపై వంద రోజులు కావస్తున్నా ఎలాంటి చర్యలు లేవు. కేసీఆర్ సగం ఇడ్లీ తిన్నారనే సమాచారాన్ని కూడా లీక్ చేసే వ్యవస్థ అక్కడ ఉంది. నా కుటుంబంలో జరిగిన అనేక అంశాలు బయటకు చెప్పలేను. రాజకీయ అంశాలు మాత్రమే మాట్లాడుతున్నా. నిజానికి నా లేఖ లీక్ కానంత వరకు నేను మాట్లాడలేదు. భవిష్యత్తులో అవసరమైన మరిన్ని విషయాలు బయట పెడతా. హరీశ్‌రావు, సంతోష్ మేక వన్నె పులులు. వాళ్లను పార్టీలో కొనసాగిస్తే నష్టం జరుగుతుంది.

**ఏ పార్టీలోనూ చేరడం లేదు..**

నేను ఏ పార్టీలోనూ చేరడం లేదు. తెలంగాణ జాగృతి కార్యకర్తలు, మేధావులు, బీసీలు, సామాజిక తెలంగాణ కోసం పనిచేసే వారితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటా. మా తల్లికి దూరంగా ఉండాల్సి రావడమే బాధాకరం. రాఖీ పండుగ ముందు మెసేజ్ పెట్టినా రామన్న బిజీగా ఉండటంతో కుదరలేదు. కేసీఆర్ ఆరోగ్యాన్ని, పార్టీని కాపాడుకుంటూ ప్రజా సమస్యలపై ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని కోరుకుంటున్నా.

# పంపకాల్లో తేడాలొచ్చే గొడవలు

-మొదటిపేజీ తరువాయి

చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. అనంతరం అదే మండలం దామరచర్లలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. కాంగ్రెస్ చేపడుతున్న పథకాలను చెబుతూ భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలోని వైఫల్యాలను ఎండగట్టారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు.



బెండాలపాడులోని బచ్చలి నర్సమ్మ ఇందిరమ్మ గృహంలో ఆమె మనుమరాలికి పాయసం తినిపిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, మాలోత్ రాందాస్‌నాయక్

**ఆత్మగౌరవ పండగ**

బెండాలపాడులో ఇళ్ల లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం చూశానని, ఇది వారు నిర్వహించుకొనే పండగ మాత్రమే కాదని.. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవ పండగ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. "భారత రాష్ట్ర సమితి పాలనలో రెండు పడక గదుల ఇల్లు వస్తుందేమో.. బంధువులు, ఇతరుల ముందు గౌరవంగా బతకవచ్చని పేదలు ఎదురుచూసినా ఫలితం లేకపోయింది. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో వారి కల సాకారమైంది. పేదలు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. పేదలకు ఇళ్లు ఇచ్చి వారి ఆత్మగౌరవం నిలబెట్టిన పార్టీ కాంగ్రెస్.

**పొంగులేటి సమర్థ మంత్రి**

తనకు ఫలానా శాఖ కావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడగలేదు. కొరివి దెయ్యాలను పాతరేయాలంటే 'భూభారతి' తేవాలని, అలాగే పేదలకు ఇళ్లు కట్టించాలని, అందుకు రైతు బిడ్డ ఉండాలని నిర్ణయించుకొని ఢిల్లీలో అధిష్ఠానాన్ని ఒప్పించి రోజుకు 18 గంటలు పనిచేసే పొంగులేటికి రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల బాధ్యతలను అప్పగించాం. కేసీఆర్ సంగతి చూడటానికి నాకు సమయం ఉండాలని, సమర్థుడైన శ్రీనన్నకు ముఖ్య శాఖలు ఇచ్చాం. అంచనా తప్పలేదు. 20 నెలల్లోనే పేదలకు న్యాయం చేశారు. 'భూభారతి' ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించారు. 4.50 లక్షల మంది పేదలకు ఎలాంటి తప్పుల్లేకుండా గృహాలు ఇస్తున్నాం. వీటిలో 2,05,297 గృహాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. రాబోయే పదేళ్లలో అర్హులందరికీ సొంతిళ్లు నిర్మిస్తాం. మొత్తం 25,35,964 మంది రైతులకు రూ.25,617 కోట్ల రుణాలు మాఫీ చేశాం. ఇవన్నీ ఇందిరమ్మ రాజ్యంతో సాధ్యమయ్యాయి.

**చదువు ఒక్కటే మార్గం**

పేదలు బాగుపడాలంటే చదువు ఒక్కటే మార్గం. అందుకే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెడుతున్నాం. రూ.20 వేల కోట్లను పాఠశాలల నిర్మాణానికి వెచ్చిస్తున్నాం. వీటిల్లో చేరే వారిని ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగాలు సాధించేలా తీర్చిదిద్దుతాం. పేదలు పరిపాలన బాధ్యతలు చేపట్టాలి. వైద్యులు, ఇతర ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలి. పది మందికి సాయం చేసే స్థితికి ఎదగాలి. అందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**సొంతిళ్లు ఎలా ఉన్నాయ్...**

బెండాలపాడులో గృహప్రవేశం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు బచ్చలి రమణ, బచ్చలి నర్సమ్మ కుటుంబాలకు సీఎం రేవంత్ నూతన వస్త్రాలు అందజేశారు. సొంతిళ్లు ఎలా ఉన్నాయని అడిగారు. పూరిగుడిసెల్లో నివసించే తమకు.. ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి ముఖ్యమంత్రి మా గృహప్రవేశానికి రావటం ఆనందంగా ఉందని లబ్ధిదారులు బదులిచ్చారు. సీఎంకు పాయసం అందించారు. రమణ ఇంటి ఆవరణలో సీఎం కొబ్బరి మొక్క నాటారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పైలాన్‌ను ఆవిష్కరించారు.

**మాది చేతల ప్రభుత్వం: పొంగులేటి**

గత ప్రభుత్వం పేదలను పురుగుల మాదిరి చూస్తే తాము పేదలకు భరోసా కల్పించటానికే ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం పేదలకు ఏమైనా చేస్తే కమీషన్ ఎంత వస్తుంది అని ఆలోచించిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఆర్థిక సమస్యలున్నా, తలతాకట్టుపెట్టి ఒక్కొక్క కార్యక్రమం అమలుచేస్తోందని చెప్పారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల సర్కారు అని, అందుకే ప్రతి సోమవారం బిల్లులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. సన్నరకం ధాన్యం పండించిన రైతులందరికీ మొదటి విడత బోనస్ ఇచ్చామని, రెండో విడత త్వరలో చెల్లిస్తామని స్పష్టం చేశారు. గత పాలకులు పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, తాము 7లక్షల కార్డులు ఇచ్చామని, 15లక్షల మంది పేర్లు కార్డుల్లో చేర్చామని వివరించారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని, ఇళ్లు, రహదారులు నిర్మిస్తామని హామీ ఇచ్చి విస్మరించారని దుయ్యబట్టారు. అదే గ్రామంలో ఇందిరమ్మ ప్రభుత్వం 119 ఇళ్లు మంజూరు చేసిందని, వాటిని 15 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, కూనంనేని సాంబశివరావు, మాలోత్ రాందాస్‌నాయక్, మట్టా రాగమయి పాల్గొన్నారు.

హరీశ్‌రావు, సంతోష్ వెనక రేవంత్‌రెడ్డి ఉన్నారని ఒకరంటే.. లేదు లేదు కల్వకుంట్ల కవిత వెనక ఉన్నారని మరొకరంటున్నారు. నేను ఎవరి వెనకా లేను. నేను నాయకుణ్ని. ఉంటే ముందుంటా. నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు తోడుంటా.

## కలిసికట్టుగా సాగుదాం

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలు, బీజేపీతో రాష్ట్రానికి పొంచి ఉన్న ముప్పును ప్రజలకు వివరించాలని సూచించారు. ఎర్రవల్లి నివాసంలో బుధవారం పినపాక నియోజకవర్గం మణుగూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఊకంటి ప్రభాకర్ రావు తన అనుచరులతో కలిసి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేసినా సింగరేణి ప్రాంతంలోని 13 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఓటమి చెందడంపై లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో గులాబీ జెండా ఎగురవేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నెల 10, 11 తేదీల్లో భద్రాచలం, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల్లో తాను పర్యటిస్తున్నట్లు వెల్లడించారు.

**కేసీఆర్‌పై సీబీఐ విచారణ సిగ్గుచేటు**

తెలంగాణ తాగు, సాగునీటి అవసరాలు తీర్చిన దార్శనికుడు కేసీఆర్‌పై సీబీఐ విచారణ సిగ్గుచేటు అని కేటీఆర్ విమర్శించారు. సీబీఐని మోదీ జేబు సంస్థ అని రాహుల్ విమర్శిస్తే, రేవంత్ ఈ సంస్థను ప్రశంసించడం కాంగ్రెస్ దౌర్భాగ్య స్థితికి నిదర్శనం. కాళేశ్వరంతో తెలంగాణ పచ్చబడుతుంటే కొందరి కళ్లు ఎర్రబడుతున్నాయి. కాంగ్రెస్, బీజేపీ కక్షపూరితంగా అక్రమ కేసులతో కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నాయి. వ్యవసాయ సొసైటీల ముందు రైతులు చెప్పుల వరుసలు పెట్టి పడిగాపులు కాయాల్సిన దుస్థితిని కాంగ్రెస్ కల్పించింది. ఎన్నికల ముందు హామీల జాతర.. ఎన్నికల తర్వాత చెప్పుల జాతర అన్నట్లుగా కాంగ్రెస్ పాలన ఉంది. సీఎం రేవంత్ తన మాటలు, చేతలతో ముఖ్యమంత్రి పీఠానికి ఉన్న గౌరవాన్ని మంటగలుపుతున్నారు. హామీల అమలునుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే రోజూ కేసీఆర్, కేటీఆర్ అరెస్ట్ అంటూ సొల్లు పురాణం చెబుతున్నారు'అని కేటీఆర్ విమర్శించారు.

## కేంద్రం వల్లే యూరియా కొరత

-మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రానికి 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని అడిగితే కేంద్రం 9.8 లక్షల మెట్రిక్ టన్నులు ఇస్తామని చెప్పిందని, ఇప్పటి వరకు 5.20 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. యూరియా సరైన సమయానికి రాకపోవడం వల్ల రైతాంగం ఆందోళనలో ఉందని, ఈ నెలలో పంటలకు ఎరువులు చాలా అవసరమన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో గత నాలుగు నెలలుగా యూరియా ఉత్పత్తి జరగటం లేదని, మరో 15 రోజుల వరకూ ఇదే పరిస్థితి అని చెప్పారు. తెలంగాణలో ఎరువుల బ్లాక్ మార్కెట్‌కు ఆస్కారం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో భారీవర్షాలు, వరదల వల్ల ప్రాథమిక అంచనాల ప్రకారం 2.5 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, దీనిని కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. గతంలో రాష్ట్రంలో వరదలు సంభవించినప్పుడు కేంద్రం సాయం చేయలేదని విమర్శించారు. ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గించాలన్న కేంద్రం నిర్ణయంతో తెలంగాణలోని పామాయిల్ రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని, ఆ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస మద్దతు ధర కల్పించేలా ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలన్నారు. బుధవారం శివరాజ్‌సింగ్‌తో ఆయన నివాసంలో మంత్రి తుమ్మల భేటీ అయ్యారు. ఎన్‌బీఎస్ (న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ) పాలసీ కింద ఫాస్ఫరస్, పొటాషియంపై రాయితీని పెంచాలని, యూరియాతో సమానంగా ధరల సమతుల్యత పాటించాలని కేంద్ర మంత్రిని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం, నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి జిల్లాలను ప్రధానమంత్రి ధన్–ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై) పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ యంత్రాలపై 12 శాతం జీఎస్టీ విధించటం వల్ల యంత్రాల కొనుగోలు చిన్న, సన్నకారు రైతులకు భారంగా తయారైందని, జీఎస్టీని మినహాయించాలని విజప్తి చేశారు. తుమ్మల వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి, గౌరవ్ ఉప్పల్ ఉన్నారు

## నేను ఎవరి వెనకా లేను

మహబూబ్‌నగర్

తాను ఎవరి వెనకా లేనని, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు తోడుగా ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భారత రాష్ట్ర సమితిను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... "ఏ పార్టీనీ బతకనివ్వమని, ఎవరూ రాజకీయం చేయొద్దని ఒకప్పుడు అక్రమ కేసులు పెట్టి ఎంతోమందిని జైలుకు పంపించారు. చేసుకున్నోడికి చేసుకున్నంత.. అని పెద్దలు చెప్పారు. నేడు వారిలో వారే తన్నుకుంటున్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని ఒకరినొకరు కౌగిలించుకుంటున్నారు. ఎవరూ అక్కర్లేదు. వాళ్లను వాళ్లే పొడుచుకుంటారు. గతంలో ఉన్న జనతా పార్టీ కనుమరుగైంది. తెదేపా అద్భుతమైన పార్టీ. చాలామందికి అవకాశాలు కల్పించింది. ఇప్పుడు తెలంగాణలో సమస్యలను ఎదుర్కొంటోంది. అది (భారత రాష్ట్ర సమితి) కూడా కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ" అని పేర్కొన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం వేముల శివారులోని ఎస్‌జీడీ కార్నింగ్ టెక్నాలజీస్ ఫర్నేస్ లైటింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం సభలో ప్రసంగించారు.

**దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులు**

"రాజకీయాల కారణంగా ప్రాజెక్టులను అడ్డుకుంటే మనకు మనమే మరణశాసనం రాసుకున్న వారమవుతాం. రాజకీయాలు వస్తుంటాయి... పోతుంటాయి... అభివృద్ధి పనులను కలిసికట్టుగా పూర్తి చేసుకుందాం. ఈ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులు దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో జీవో 69 ద్వారా కొడంగల్–నారాయణపేట ప్రాజెక్టును సాధించుకుంటే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దాన్ని తొక్కిపెట్టారు. అందుకే రూ.4 వేల కోట్లు కేటాయించి, టెండర్లు పిలిచేందుకు ముందుకెళ్తోంటే నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌లో కేసులు వేసి అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. కొన్నిచోట్ల భూసేకరణ వివాదాలున్నాయి. ఎకరానికి రూ.14 లక్షల చొప్పున ఇవ్వడానికి నిర్ణయించినా సరిపోదంటున్నారు. కొడంగల్‌లో ఎకరానికి రూ.20 లక్షల చొప్పున ఇచ్చారని, మాకూ అంత ఇవ్వాలని కోరుతున్నారు. తప్పు లేదు. అది కోస్గి పట్టణానికి ఆనుకుని ఉన్న ఖరీదైన ప్రాంతం కావడంతో కాస్త ఎక్కువ ఇచ్చాం. రైతులను పిలిపించి మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, అధికారులు మాట్లాడాలి. వారికి న్యాయం చేద్దాం. మంచి నష్టపరిహారం ఇద్దాం. భూములు కోల్పోయిన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయండి.పాలమూరు–రంగారెడ్డి, కల్వకుర్తి తదితర ప్రాజెక్టులు, వికారాబాద్–కృష్ణా రైల్వే లైన్‌ని ఇప్పుడు పూర్తి చేసుకోకుంటే ఎప్పటికీ పూర్తికావు.

**పిల్లలు ఉన్నత చదువులు చదవాలి...**

మన తలరాతలు మారాలంటే... వలసల బారి నుంచి బయటపడాలంటే పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలి. పాలమూరు నుంచి డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లే కాదు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు రావాలి. వసతులు కల్పించే బాధ్యత పాలమూరు బిడ్డగా నేను తీసుకుంటా. హైదరాబాద్–బెంగళూరు మార్గాన్ని డిఫెన్స్ కారిడార్‌గా మార్చుకోవాలి. ఈ రంగంలో రూ.లక్షల కోట్ల పెట్టుబడులున్నాయి. మంచి ప్రణాళికలను రూపొందించుకుందాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, పర్ణికారెడ్డి, వీర్లపల్లి శంకర్, మేఘారెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ బేదుల్లా కొత్వాల్, ఎస్‌జీడీ కార్నింగ్ సంస్థ ప్రతినిధులు దీపక్ సుర్జిత్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక బ్రెడ్డు, బన్ను, చపాతీ, పరోటా చౌక

న్యూఢిల్లీ



సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ధరల భారం దించుతూ జీఎస్‌టీ మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రధాని ప్రకటించిన దీపావళి కానుక దసరాకు ముందే వచ్చింది. చపాతీ, పరోటా, బ్రెడ్డు, బన్నులపై జీఎస్‌టీని పూర్తిగా తొలగించాలని బుధవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అధ్యక్షతన భేటీ అయిన జీఎస్‌టీ కౌన్సిల్ నిర్ణయించింది. అంతేకాదు కుటుంబాలకు ఆధారమైన ఆరోగ్య, జీవిత బీమాపై ప్రస్తుతమున్న 18 శాతం జీఎస్‌టీని ఎత్తివేయనుంది. దీంతో ఆ మేరకు వాటి ప్రీమియంలు తగ్గనున్నాయి. ఇకపై జీఎస్‌టీలో 5, 18 శాతం పన్ను శ్లాబులే ఉంటాయి. 12 శాతం, 28 శాతం శ్లాబుల్లోని వస్తువులు 5, 18 శాతం శ్లాబుల్లోకి మారనున్నాయి. బంగారం, వెండి, వజ్రాభరణాలపై ప్రత్యేక పన్ను రేటు 3 శాతం ఇక ముందూ కొనసాగనుంది. ప్టెంబర్ 22 నుంచే (దేవీ నవరాత్రి వేడుకలు మొదలయ్యే రోజు) కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి. కేంద్రం ప్రతిపాదనలకు అన్ని రాష్ట్రాలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపినట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. "సామాన్యుడిని దృష్టిలో పెట్టుకుని ఈ సంస్కరణలు చేపట్టాం. సామాన్యులు రోజువారీ వినియోగించే అధిక శాతం వస్తువులపై పన్ను రేట్లు గణనీయంగా తగ్గనున్నాయి. కార్మికుల ఆధారిత రంగాలకు చక్కని మద్దతు లభిస్తుంది. రైతులు, వ్యవసాయ రంగం, ఆరోగ్య రంగం ప్రయోజనం పొందుతాయి. ఆర్థిక వ్యవస్థలోని కీలక చోదకాలకు ప్రాధాన్యం ఇచ్చాం"అని మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యాపార నిర్వహణ సైతం సులభతరం అవుతుందని, నిబంధనల అమలు సరళంగా మారుతుందన్నారు. తాజా పన్ను శ్లాబుల క్రమబద్ధీకరణతో రూ.48,000 కోట్ల ఆదాయం తగ్గిపోనుందని, ద్రవ్యపరంగా దీన్ని ఎదుర్కోగలమని కేంద్ర రెవెన్యూ కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ నిర్ణయాలతో దేశీ వినియోగం మరింత పెరుగుతుందన్నది కేంద్ర ప్రభుత్వం అంచనా. మన జీడీపీలో 61.4 శాతం వినియోగం రూపంలోనే సమకూరుతుండడం గమనార్హం. జీఎస్‌టీ సంస్కరణలు అమల్లోకి వచ్చిన రెండో ఏడాదిలో జీడీపీ వృద్ధి 0.5 శాతం మేర అదనంగా నమోవుతుందని ఆర్థిక వేత్తల అంచనా. భారత ఉత్పత్తులపై అమెరికా విధించిన 50 శాతం టారిఫ్‌లు దేశ ఆర్థిక వృద్ధిని 0.20%–%0.50 శాతం ప్రభావితం చేస్తాయన్న ఆందోళనలు నెలకొనగా.. జీఎస్‌టీ సంస్కరణలతో ఈ ప్రభావం సమసిపోనుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**వీటి ధరలు దిగొస్తాయ్..**

ప్రస్తుతం బ్రాండెడ్ బ్రెడ్, బ్రెడ్ ఉత్పత్తులపై 5%–%18 శాతం మేర జీఎస్‌టీ అమల్లో ఉండగా ఇది తొలగిపోనుంది. పరాటాపై 18 శాతం, చపాతీ, యూహెచ్‌టీ పాలపై 5 శాతం రేటును ఎత్తివేయనున్నారు. నిత్యావసరాలైన టూత్‌పేస్ట్, టూత్ బ్రష్‌లు, టాల్కమ్ పౌడర్, షాంపూలు, సబ్బులు, హెయిర్ ఆయిల్, బటర్, నెయ్యి, మాంసం, బిస్కెట్లతో పాటు షుగర్ కన్ఫెక్షనరీ, జామ్, ఫ్రూట్ జెల్లీలు, డ్రై నట్స్, ఐస్‌క్రీమ్, పండ్ల రసాలు, కార్న్‌ఫ్లెక్స్ తదితర ఉత్పత్తులపై 18 శాతం జీఎస్‌టీ 5 శాతానికి తగ్గిపోనుంది. ఇక వంటింటి వస్తువులు, గొడుగులు, సైకిళ్లు, వెదురు ఫర్నీచర్ వస్తువులు, ఫీడింగ్ బాటిళ్లు, టూత్ పౌడర్‌పై పన్ను 12 శాతం నుంచి 5 శాతానికి దిగిరానుంది. ఇంటి నిర్మాణంలోకి వినియోగించే సిమెంట్‌పైనా పన్ను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గనుంది. 350 సీసీ ఇంజన్ సామర్థ్యం వరకు ఉన్న ద్విచక్ర మోటారు వాహనాలు, ఏసీలు, డిష్‌వాషర్లు, టీవీలు (32 అంగుళాలకు పైన) తదితర ఎలక్ట్రానిక్స్ వస్తువులపైనా ధరల భారం 28 శాతం నుంచి 18 శాతానికి దిగిరానుంది.

ప1,200 సీసీ, 4,000 ఎంఎం పొడవు మించని పెట్రోల్, ఎల్పీజీ, సీఎన్‌జీ వాహనాలు, 1,500 సీసీ వరకు ఉన్న డీజిల్ వాహనాలపైనా పన్ను రేటు 18 శాతానికి తగ్గనుంది. 1,200 సీసీ నుంచి 4,000 ఎంఎం కంటే పొడవైన మోటారు వాహనాలు, 350సీసీకి పైన ద్విచక్ర వాహనాలు, ఎయిర్‌క్రాఫ్ట్‌లు (వ్యక్తిగత వినియోగానికి), రేసింగ్‌కార్లు, క్యాసినోలు/గ్యాంబ్లింగ్/గుర్రపు పందేలు/లాటరీలపై 40 శాతం పన్ను రేటు అమలవుతుంది. ఎలక్ట్రిక్ వాహనాలపై ఎప్పటి మాదిరే 5 శాతం పన్ను కొనసాగనుంది.

**పొగాకు ఉత్పత్తులపై ప్రస్తుతానికి 28 శాతం**

సిగరెట్లు, గుట్కాలు, పాన్ మసాలా, జర్దా తదితర పొగాకు ఉత్పత్తులపైనా 40 శాతం పన్ను రేటును ప్రతిపాదించారు. అయినప్పటికీ ప్రస్తుతానికి వీటిపై 28 శాతం జీఎస్‌టీ, దీనిపై కాంపన్సేషన్ సెస్సును కొనసాగించనున్నారు. రాష్ట్రాలకు ఆదాయ నష్టాన్ని భర్తీ చేసేందుకు తీసుకున్న రుణాలను తిరిగి పూర్తిగా చెల్లించేంత వరకు ఇది కొనసాగుతుందని ఆర్థిక మంత్రి సీతారామన్ ప్రకటించారు. ఆ తర్వాత వీటిపైనా 40 శాతం పన్ను రేటు అమలు కానుంది. ఇది ఎప్పటి నుంచి అన్నది జీఎస్‌టీ మండలి తర్వాత నిర్ణయిస్తుంది.

**పౌరుల జీవనం మెరుగుపడుతుంది**

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పన్ను తగ్గింపులు, జీఎస్‌టీ సంస్కరణలకు జీఎస్‌టీ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు సామాన్యులకు, రైతులు, ఎంఎస్ంఎఈలు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, యువతకు ప్రయోజనం కలిగిస్తాయి. ఈ విస్తృత స్థాయి సంస్కరణలు పౌరుల జీవనాన్ని మెరుగుపరుస్తాయి. వ్యాపార నిర్వహణ అన్నది, ముఖ్యంగా చిన్న వర్తకులు, వ్యాపారులకు సులభతరం అవుతుంది"

# రెండు వారాల్లోగా 18 కోట్లు కట్టండి

న్యూఢిల్లీ



గత వైసీపీ హయాంలో ఇసుక తవ్వకాలు చేపట్టిన జేపీ వెంచర్స్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అక్రమంగా ఇసుక తవ్వినందుకు నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ విధించిన రూ.18 కోట్ల జరిమానాను రెండు వారాల్లో డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఎన్జీటీ విధించిన జరిమానాపై గతంలో విధించిన స్టేను తొలగిస్తూ, బుధవారం జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్‌సింగ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ ఆదేశాలు జారీచేసింది. ప్రతిమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, జీసీకేసీని ప్రతివాదులుగా చేర్చాలని నోటీసులు జారీ చేసింది.

**లోతైన పరిశీలన జరపండి**

వైసీపీ హయాంలో రాష్ట్రంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాలపై లోతైన పరిశీలన చేయాలని సుప్రీంకోర్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అక్రమ తవ్వకాలకు సంబంధించి అన్ని రకాల ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిగణనలోకి తీసుకొని నష్టం అంచనాలపై రెండు వారాల్లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. కాగా, గత ప్రభుత్వ హయాంలో 2021–24వరకు 2,743 హెక్టార్ల పరిధిలో ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయని ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఆఫిడవిట్ దాఖలు చేసింది. సగటున ఒక మీటర్‌లోతున అక్రమ తవ్వకాలు జరిగినట్లు పేర్కొంది. ఈ లెక్కలపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. దీనిపై కోర్టు స్పందిస్తూ..."పిటిషనర్ నాగేంద్రకుమార్ సమర్పించిన అఫిడవిట్‌లో 6,500 హెక్టార్లలో అక్రమ తవ్వకాలు జరిగాయని ఉంది. 2,743 హెక్టార్లలోనే తవ్వకాలు జరిగాయని ప్రభుత్వం అంటోంది. రెండింటి మధ్య ఇంత తేడా ఎందుకు?" అని సుప్రీంకోర్టు రాష్ట్ర సర్కారును ప్రశ్నించింది. తాము గూగుల్ ఎర్త్‌ప్రో ఆధారంగా శాటిలైట్ చిత్రాలను పరిశీలించి ఈ నిర్ధారణకు వచ్చామని ప్రభుత్వం ప్రతినిధి కోర్టుకు నివేదించారు. పిటిషనర్ కూడా గూగుల్ ఎర్త్‌ప్రో టెక్నాలజీ ఆధారంగానే అక్రమతవ్వకాలను గుర్తించారని, ఇంత వ్యత్యాసం ఎలా వచ్చిందని కోర్టు మరోసారి ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో పిటిషనర్ అఫిడవిట్‌ను పరిగణనలోకి తీసుకొని అన్ని అంశాలను పరిశీలన చేయాలని ఆదేశించింది. ఈ అంశాన్ని పర్యవేక్షించాలని కేంద్ర పర్యావరణ, అటవీశాఖలను ఆదేశించింది. వాదనల సందర్భంగా ఇసుక అక్రమ తవ్వకాలదారుల నుంచి రికవరీ అంశం ఎంతవరకు వచ్చిందని బెంచ్ ప్రశ్నించింది. జరిమానా చెల్లించకుండా హైకోర్టుకు వెళ్లిన అక్రమ ఇసుకదారుల కేసులో రెండు వారాల్లోగా తీర్పు వెల్లడించాలని హైకోర్టుకు సూచించింది. ఇదే అంశంపై ప్రభుత్వం స్పందిస్తూ.. బాధ్యులైన కంపెనీలు, వ్యక్తులకు నోటీసులు జారీ చేశామని తెలిపింది. దీనిపై న్యాయమూర్తులు తీవ్రంగా స్పందించారు. "గత కొంతకాలంగా ఇదే మాట చెబుతున్నారు. నోటీసులు ఇవ్వడమేనా? రికవరీ చేయడం ఉందా?" అని గట్టిగా ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఎంతమందికి నోటీసులు ఇచ్చారని కోర్టు ప్రశ్నించింది.

## 100 కోట్ల మందిలో మానసిక రుగ్మతలు



ఇంటర్నెట్ డెస్క్:

ప్రపంచ వ్యాప్తంగా 100 కోట్లకుపైగా ప్రజలు మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారని, ప్రతి ఏడుగురులో ఒకరికి ఈ సమస్య ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. వీరిలో ఆందోళన డిప్రెషన్‌తో బాధపడుతున్నవారి సంఖ్యే ఎక్కువని పేర్కొంది. యువతలో మరణాలకు ఆత్మహత్య ప్రధాన సమస్యగా కనిపిస్తోందని తెలిపింది. మొత్తంగా ఈ మానసిక సమస్యలు ప్రాణ నష్టంతోపాటు ఆర్థికంగా అపార నష్టాన్ని కలిగిస్తున్నాయని డబ్ల్యూహెచ్‌ఓ అంచనా వేసింది. 'వరల్డ్ మెంటల్ హెల్త్ టుడే', 'మెంటల్ హెల్త్ అట్లాస్ 2024' పేరుతో ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదిక విడుదల చేసింది. గ్లోబల్ హెల్త్ ఎస్టిమేట్స్ 2021 డేటాబేస్ విశ్లేషణ ఆధారంగా ఈ నివేదిక రూపొందించింది. యువతలో మరణాలకు ఆత్మహత్య ప్రధాన కారణంగా కనిపిస్తోందని, ప్రతి వంద మరణాల్లో ఒకటి ఆత్మహత్యగా ఉంటోందని పేర్కొంది. 20 ప్రయత్నాల అనంతరం ఈ బలవన్మరణాలకు పాల్పడుతున్నట్లు గుర్తించింది.

**ఎరక్కపోయి బైక్ ఎక్కాడు.. బ్రిటన్‌లో చిక్కుకున్నాడు..**

ప్రతి 200 మందిలో ఒకరికి స్కిజోఫ్రెనియా, ప్రతి 150 మందిలో ఒకరు బైపోలార్ డిజార్డర్‌తో బాధపడుతుండటం ఆందోళనకర కలిగించే విషయమని తాజా నివేదిక వెల్లడించింది. మానసిక రుగ్మతల వల్ల కగిలే నష్టాలను ఇందులో అంచనా వేసినట్లు డబ్ల్యూహెచ్‌ఓ వెల్లడించింది. వీటి కారణంగా ప్రాణనష్టమే కాకుండా ఆర్థికంగానూ తీవ్ర పరిణామాలు ఉంటున్నాయని తెలిపింది. ఉత్పాదకత కోల్పోవడం వల్ల పరోక్షంగా సమాజానికీ నష్టమేనని పేర్కొంది. ఈ నేపథ్యంలో మానసిక, ప్రజారోగ్య పరిరక్షణపై ప్రభుత్వాలు తక్షణమే దృష్టి సారించి, వాటికి అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని డబ్ల్యూహెచ్‌ఓ చీఫ్ టెడ్రోస్ అధనోమ్ గెబ్రెయేసస్ సూచించారు.

## భారత్‌కు ట్రంప్ మరోసారి భారీ షాక్!

వాషింగ్టన్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు మరో భారీ షాక్ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ఉత్పత్తుల విభాగంలో 50శాతం టారిఫ్‌ను విధించారు. ఇప్పుడు అదే బాటలో సేవల విభాగంపై టారిఫ్‌లు విధించేందుకు సిద్ధమైంది. వాణిజ్య పరంగా భారత్‌పై మరింత ఒత్తిడి తెచ్చేలా ట్రంప్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే భారత ఎగుమతులపై భారీ సుంకాలు విధించిన ట్రంప్ ప్రభుత్వం, ఇప్పుడు భారత ఐటీ సేవలు, విదేశీ రిమోట్ వర్కర్లపై సుంకాలు విధించనుంది. అందుకు ఊతం ఇచ్చేలా అమెరికా ట్రేడ్ అండ్ మాన్యుఫాక్చరింగ్ సలహాదారు పీటర్ నవారూ.. అన్ని ఔట్‌సోర్సింగ్ సేవలపై టారిఫ్ విధించాలి' అనే అభిప్రాయం వ్యక్తం చేయడం అందుకు బలం చేకూర్చుతోంది. దీంతో విదేశీ సేవలపై కూడా వస్తువుల్లాగే టారిఫ్ విధించాలి అనే ఆలోచనలో ట్రంప్ ప్రభుత్వం ఉన్నట్లు పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఈ విధానాలు అమలైతే అమెరికా కంపెనీలు ఔట్‌సోర్సింగ్ ఖర్చులు పెరగడంతో.. భారత్ సంబంధిత కంపెనీలతో కుదుర్చుకునే కాంట్రాక్ట్‌ల విషయంలో వెనక్కితగ్గుతాయి. ప్రాజెక్టుల ఆలస్యం, లాభాల తగ్గుదల, సరఫరా గొలుసుల అంతరాయం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. భారత ఐటీ కంపెనీలు అమెరికా ఆధారిత వ్యాపారాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. భారత్ నుంచి అమెరికాకు వెళ్లే ఇంజినీర్లు, కోడర్లు, ఐటీ కన్సల్టెంట్లు, విద్యార్థులు ఎక్కువ మంది వెళుతుంటారు. ఇన్ఫోసిస్,టీసీఎస్,విప్రో,హెచ్‌సీఎల్ వంటి సంస్థలు హెచ్1బీ వీసాల ప్రధాన స్పాన్సర్లు. ఈ వీసాల ద్వారా అమెరికాలో పనిచేసే అవకాశం లభిస్తుంది. కానీ ఇప్పుడు..హెచ్1బీ వీసా వ్యవస్థను పునరుద్ధరించేందుకు ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ పరిణామాలు భారత్ తన ఐటీ రంగాన్ని విస్తరించేందుకు,వివిధ దేశాలతో వ్యాపార సంబంధాలు పెంచేందుకు, అమెరికా ఆధారాన్ని తగ్గించేందుకు ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి. ట్రంప్ పాలనలో భారత ఐటీ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్తులో ప్రపంచ వాణిజ్య దృశ్యాన్ని మలుపు తిప్పే అవకాశం కలిగి ఉన్నాయి.

## సామాన్యులకు ఊరటనిస్తూనే ఆర్థిక రంగం బలోపేతం

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి నిర్ణయం తీసుకున్నాయని ఆయన చెప్పారు. జీఎస్టీలో భారీ సంస్కరణలు తీసుకురాబోతున్నట్లు ఎర్రకోట వేదికగా తాను స్వాతంత్ర్య దినోత్సవాన ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు.

# భారత రక్షణ వ్యవస్థ మరింత పటిష్ఠం

న్యూ డిల్లీ : పాక్‌తో ఉద్రిక్తతల వేళ భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ప్రపంచంలోనే అత్యం త శక్తిమంతమైన గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్–400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్‌ని రష్యా నుంచి మరిన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ విషయమై మాస్కోతో చర్చలు ప్రారంభించింది. ఈ మేరకు రష్యా అధికారులను ఉటంకిస్తూ అక్కడి మీడి యా వెల్లడించింది. భారత్ అదనపు ఎస్–400 వ్యవస్థల కొనుగోళ్లకు రష్యా తో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది. భారత్ ఇప్పటికే ఎస్–400 వ్యవస్థలను ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే పాకిస్థాన్‌తో ఘర్షణల సమయంలో ఈ ఎస్–400 గగనతల రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసింది. పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడికి ప్రయత్నించగా ఎస్–400 సహాయంతో వాటిని భారత్ విజయవంతంగా కూల్చివేసింది. సరిహద్దుల్లో మోహరించిన ఎస్–400 మిస్సైల్ సిస్టమ్ అడ్డుకున్న విషయం తెలిసిందే. ఖచ్చితత్వంతో సరిహద్దు నుంచి వైమానిక ముప్పును ఎదుర్కోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పని చేసిన నేపథ్యంలో.. భారత్ తన వైమానిక రక్షణ సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది.చైనా నుంచి పెరుగుతున్న సైనిక ముప్పును ఎదుర్కొనే లక్ష్యంతో ఎస్–400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు రష్యాతో ఇండియా 5 బిలియన్ల డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం 2018లో కుదిరింది. ఈ ఒప్పందం కింద మొత్తం ఐదు ఎస్–400 వ్యవస్థలను కొనుగోలు చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల సరఫరాలో జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో భారత్‌కు ఇవ్వాల్సిన మిగిలిన రెండు యూనిట్లను 2026లోగా అందజేసేందుకు కట్టుబడి ఉన్నామని రష్యా ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎస్–400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్ కోసం రష్యాతో భారత్ చర్చలు ప్రారంభించింది.ఎస్–400 రక్షణ వ్యవస్థ అంటే ఏంటి?ఎస్–400 ట్రయాంఫ్ అనేది భూమిపై నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థ. దీన్ని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి కూడా మోహరించవచ్చు. ఆకాశంలో దూసుకొచ్చే శత్రువుల జెట్స్, రాకెట్లను ఇది భూమిపై నుంచే కూల్చివేయగల సామర్థ్యం వీటికి ఉంది. విమానాలు, మానవరహిత వైమానిక విమానాలు, క్రూయిజ్ క్షిపణులను ధ్వంసం చేస్తుంది. ఇది టెర్మినల్ బాలిస్టిక్ క్షిపణి రక్షణ సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంటుంది. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తక్షణమే వీటిని 1993లో అభివృద్ధి చేయడం ప్రారంభించారు. మిస్సైల్ స్టోరేజ్ కంటైనర్లు, లాంచర్లు, రాడార్లు ఇలా వివిధ రకాల ఆయుధాలతో దీన్ని తయారు చేశారు. 2007వ సంవత్సరంలో ఇది వినియోగంలోకి వచ్చింది. రష్యాకు చెందిన ఈ ఎస్–400 మిస్సైళ్లు.. సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైళ్ల రక్షణ వ్యవస్థలో మోస్ట్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలుగా పేర్కొంటారు.ఎస్–400 ప్రపంచం లోనే అత్యంత అధునాతనమైన మొబైల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్. దీన్ని సులభంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించేందుకు అవకాశం ఉంటుంది. దాన్ని ఓ వాహనంపై అమర్చవచ్చు. ఒకేసారి మల్టిపుల్ టార్గెట్స్‌ని ధ్వంసం చేస్తుంది. ఒకేసారి 36 టార్గెట్‌లను ట్రాక్ చేసే సామర్థ్యం దీనికి ఉంది. అలాగే, 12 టార్గెట్స్‌పై ఒకే సారి దాడి చేస్తుంది. 600 కిలోమీటర్ల దూరం నుంచే ట్రాక్ చేస్తూ.. 400 కిలోమీటర్ల పరిధిలోనే శత్రువుల మిస్సైల్స్‌ను కూల్చే సత్తా వీటి సొంతం. విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ మిసైల్స్, బాలిస్టిక్ మిసైల్స్ ఇలా వేర్వేరు లక్ష్యాలను ఒకేసారి టార్గెట్ చేసి ఛేదిస్తుంది. వీటి రియాక్షన్ టైమ్ చేలా వేగంగా ఉంటుంది. ఎస్–400 యాంటీ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఫైర్ చేసేందుకు ఐదు నిమిషాల్లోనే రెడీ చేయొచ్చు. ఇందులో 3డీ ఫేజ్‌డ్ అరే రాడార్ ట్రాకింగ్ సిస్టమ్ ఉంటుంది. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం, 2020–2024 మధ్య కాలంలో భారత్ ఆయుధ దిగుమతుల్లో 36 శాతం వాటా రష్యాదే. బ్రహ్మోస్ క్షిపణులు, సుఖోయ్–30 ఎంకేఐ యుద్ధ విమానాలు, టీ–90 ట్యాంకులు, ఏకే–203 రైఫిళ్ల తయారీ వంటి ఎన్నో కీలక రక్షణ ప్రాజెక్టుల్లో ఇరు దేశాలు దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నాయి. ఇప్పుడు మరో భారీ డీల్‌కు ఇరు దేశాలు సిద్ధమవడం విశేషం.

# మర్రిగూడలో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా, ప్రజా సమస్యల పరిష్కారం కోరిన సిపిఎం పార్టీ నాయకులు



**మర్రిగూడ, ప్రభాతసూర్య 3** నల్గొండ జిల్లా మర్రిగూడ మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ మర్రిగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి స్థానిక డిటి నిర్మలాదేవి గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామపంచాయతీల్లో ఇంకా సీసీ రోడ్లు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి గ్రామంలో మురికికాలువలు కొత్తగా నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామాల్లో విషజ్వరాలు రాకుండా దోమల మందు పిచికారీ చేయాలని, ప్రతి గ్రామపంచాయతీలో మెడికల్ క్యాంపులు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించాలని మంజూరు చేయాలని, గతంలో నడిచిన ఆర్టీసీ పల్లెవెలుగు బస్సులను తిరిగి అన్ని గ్రామాలకు నడిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలను నిజమైన లబ్ధిదారులైన పేదలకు కేటాయించాలని, భూభారతి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెన్షన్లు రాక ఎదురుచూస్తున్న వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని అన్నారు. అలాగే వీధి లైట్లు, మంచినీటి సమస్యలు, లూజ్ కరెంట్ స్తంభాలను కొత్తగా ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొట్టం యాదయ్య, సల్వోజు రామలింగాచారి, ఏరుకొండ రాఘవేంద్ర, సిరిసవాడ ఎల్లయ్య, కొత్త వెంకటయ్య, యాదగిరిరెడ్డి, వెంకటయ్య, జిల్లా నరసింహ, వడ్డే మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండలంలో వినాయకుని దర్శనాలు చేసిన ఈఎల్‌వి ఫౌండేషన్ అధినేత భాస్కర్



**మర్రిగూడ ప్రభాతసూర్య 3** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలంలో ఈఎల్‌వి ఫౌండేషన్ అధినేత భాస్కర్, లెంకలపల్లి రామ్ రెడ్డి మర్రిగూడ వంటి పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో భక్తులతో కాసేపు మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు వారిని ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పీపల్ పహాడ్ కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా సిలువేరు మల్లేష్

-కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్



**చౌటుప్పల్. సెప్టెంబర్ 3. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో నూతన కుమ్మరి సంఘ కమిటీని చౌటుప్పల్ మండలం కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాసులు, కో కన్వీనర్ తాండూరు వెంకటేష్, సిలివేరు నరేష్ ల ఆధ్వర్యంలో బుధవారం కుమ్మరి నూతన కమిటీని ఎన్నుకొన్నారు.నూతన అధ్యక్షుడిగా సిలివేరు మల్లేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కుమ్మరి సంఘం కన్వీనర్ సిల్వర్ శ్రీనివాస్ తెలిపారు . ప్రధాన కార్యదర్శి గా సిలివేరు నరేష్, ఉపాధ్యక్షుడుగా సిలివేరు రమేష్, కోశాధికారిగా సిలివేరు మల్లేష్, కార్యదర్శి సిలివేరు నవిన్, సహాయ కార్యదర్శిగా సిలివేరు వంశీ, సలహా దారులుగా సిలివేరు రమేష్,గౌరవ అధ్యక్షులుగా సిలివేరు మల్లయ్య సిలివేరు జంగయ్య, సిలివేరు గోపాల్,సిలివేరు కృష్ణ, సిలివేరు యాదయ్య, కార్యవర్గ సభ్యులు దేవయ్య ,రామయ్య, మహేష్,యాదయ్య, గోపాలు,గణేష్,సాయి, వెంకటేష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు,యువకులు పాల్గొన్నారు.


## అభ్యుదయ యూత్ చే అన్న ప్రసాద కార్యక్రమం

ప్రత్యేక పూజలు నిర్వహించిన బత్తుల విప్లవకుమార్ గౌడ్ వాణి దంపతులు....



**చౌటుప్పల్. సెప్టెంబర్ 03. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో 13వ వార్డులో అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని సన్నిధిలో బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ వాణి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారి చేతుల మీదుగా భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చెరుకు అశోక్ తోర్పునూరి మల్లేశం, వర్గాల కుమార్, కళ్లెం నాగరాజు, వర్కాల జయరాం చెవగోని వెంకటేశం, తోర్పునూరి రవి గౌడ్, ఉస్కాకుల వెంకటేశం, తోర్పునూరి లింగస్వామి ఉష్కావిల శ్రీశైలం, చెరుకు శీను, రాము, సంద గళ్ళనాగరాజు, తోర్పునూరు సాయి, సందీప్ చారి, తోర్పునూరి జంగయ్య, చెవగోని గణేష్, మోగుదాల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సోమరాజుగూడలో అన్నదాన కార్యక్రమం



**గట్టుప్పల్ ప్రభాతసూర్య 3** నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం సోమరాజుగూడలో సోమేశ్వర శివాలయం, బాలాంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని జంపాల రజిత సాయికుమార్ కుటుంబం నిర్వహించారు. ఆ కుటుంబాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించి దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వారి కుటుంబంపై ఉండాలని గ్రామ ప్రజలు, భక్తులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ వాతావరణాన్ని భక్తిమయంగా మార్చారు.

## భవాని యూత్ బాలల వినాయకుడికి ఘనంగా పూజలు

ఘనంగా నిమజ్జన కార్యక్రమం



**చౌటుప్పల్. సెప్టెంబర్ 03. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని భవాని నగర్ లో గణేష్ ఉత్సవాల సందర్భంగా భవాని యూత్ బాలల వినాయకుడికి నిర్వాహకులు బుధవారం ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం కోలాట ముత్యాలతో, డప్పుల వాయిద్యాలతో గణనాథుడి శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడు రాత్రుల పూజలు అందుకున్న గణనాథుడి పవిత్రమైన లడ్డుకు వేలంపాటను నిర్వహించగా అట్టి లడ్డును బొబ్బిళ్ళ జ్యోతి - కాళేశ్వర్ దంపతులు కైవసం చేసుకున్నారు. గణనాథుడి పట్టు వస్త్రాలను నేపతి జయ - శ్రీనివాస్ దంపతులు, పూజలు అందుకున్న పవిత్రమైనటువంటి ఫలాలను త్రినాధరావు - వనిత దంపతులు వేలంపాటలో కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏడు రాత్రులు గణనాథుడి పూజలో పాల్గొన్న ప్రతి భక్తుడికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా గణనాథుడి యొక్క మండపానికి, అన్నదాన కార్యక్రమానికి దాతలుగా ఉన్న వారికి కూడా ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బొబ్బిళ్ళ ఉత్తేజ్, శంకర్, వరుణ్, ధనుష్, వినయ్, బొబ్బిళ్ళ సుభాష్, బొబ్బిళ్ళ రాజేందర్, శంకర్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ వన్ లో వెలసిన గణపతికి ఘనంగా పూజలు

విఘ్నాలను దూరం చేసి
విజయాలను దరి చేర్చేవాడు వినాయకుడు
మహా గణనాథుని సన్నిధానంలో ఘనంగా హోమం
శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (ప్రభాత సూర్య) :**మొదటి పూజ అందుకునే విఘ్నేశ్వరుడు విఘ్నాలను దూరం చేసి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడని శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ గణనాథుడు సింహాసనం పై కూర్చున్న మహాగణపతి కి బుధవారం ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా పూజలు నిర్వహించారు. మండప నిర్వాహకులు ఆహ్వానం మేరకు వి.జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నల్ల సంజీవరెడ్డి లకు శాలువాతో సత్కరించారు. బుధవారం గణనాథుని సన్నిధానంలో లక్ష్మి గణపతి హోమం మండప నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడని అన్నారు. అందుకే ఆయనను విఘ్నేశ్వరుడు అంటారు. ఎంతోమంది దేవుళ్ళు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆది దేవుడిగా కొలుస్తారు. సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. భక్తులు, మహిళలు, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసిమెలిసి మహాగణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు, శ్రీరాములు వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్, పంతం వెంకటేశ్వర్లు, రవికుమార్ యాదవ్, వాణి, అనిత శ్రీనివాస్ ముదిరాజ్, రవికుమార్ యాదవ్, బాలరాజు, పవన్ కుమార్ యాదవ్, యూత్ కమిటీ సభ్యులు అఖిల్ వర్ధన్, కపిష్, సుజిత్, కిరణ్, సూర్య తేజ్, తరుణ్, సాయి సుజన్, సాత్విక్, జీవన్, ఆదిత్య, మహిళా భక్తులు వాణి, అనిత, స్వాతి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓ యువకుని పై కోతులు దాడులు నిర్లక్ష్యపు ధోరణిలో మున్సిపాలిటీ సిబ్బంది



**మద్దూర్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీలో గత నెల రోజుల నుంచి విచ్చలవిడిగా కోతులు గల్లీలో తిరుగుతున్న ఏ మున్సిపాలిటీ సిబ్బంది ఏం మాత్రం పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన చేస్తున్నారు. బుధవారం రోజు బైరం దస్తప్ప అనే యువకుని పై కోతుల మంద దాడి చేయడంతో హుటా హుటిన నారాయణపేట ఆసుపత్రికి తరలించారు. అధికారులు స్పందించి ప్రజలను కాపాడాలని పలువురు మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

## వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వినాయకుడు నిమజ్జన సంబరాలు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (ప్రభాత సూర్య) :**గణేష్ నవరాత్రుల్లో భాగంగా మారుతి వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జన సంబరాలు బుధవారం జరిగాయి. వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు చిన్న హనుమంతరావు ముందుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం వీరి ఆధ్వర్యంలో గణేశుని ఉత్సవాలు అంగరంగ వైభవంగా అట్టహాసంగా అన్నదాన కార్యక్రమం అలాగే వినాయకుడు నిమజ్జనం సంబరాలు ఘనంగా కొనసాగాయి. ప్రజలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గణేశుడు ఆశీస్సులు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కమిటీ సభ్యులు, వాళ్ళ మనోభావాలను తెలియజేశారు. జై బోలో గణేష్ మహరాజ్ కి అంటూ నినాదాలు సంబరాలతో కార్యక్రమాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులు ఏం సిద్దయ్య, కుంచపు నాగేష్, మంజెల యాదగిరి, చిన్న ముద్దాంగుల యాదగిరి, కుంచపు భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖుదాబక్ష్ పల్లి వినాయక మండపం దగ్గర అన్నదానానికి సహాయం అందించిన మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్



**మర్రిగూడ ప్రభాతసూర్య 3**నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం ఖుదాబక్ష్ పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ కమిటీ హాల్ వద్ద వినాయక మండపం వద్ద అంబేద్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ గారు ఆర్థిక సహాయం అందించారు. ఆయన రూ.10,116/- మొత్తాన్ని సిరాగోని నర్సింహా ముదిరాజ్ చేతుల మీదుగా అంబేద్కర్ యూత్ ఫోర్స్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దండెం వెంకన్న, సిరిపంగి రాజు, మేతరి వికాస్, పొలే మహేష్, ఇస్కిల్ల కిరణ్, సిరిపంగి శ్రవణ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.


## గణనాధుని మండపాలను దర్శించుకున్న మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం, వాంబే కాలనీ, సింధూర్ కాలనీ, శ్రీరామ్ నగర్, బుద్వేల్, వెంకటేశ్వర కాలనీ ప్రముఖుల ఆహ్వానం మేరకు వివిధ మండపాలలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్, రాజేష్ యాదవ్, ఎడ్లకాడి సూర్యం, ఈర్లపల్లి ప్రవీణ్, గుమ్మడి కుమార్, కొంపల్లి జగదీష్ నేత, ఈశ్వర్ నేత, జగన్, గంజి రాజు నేత, శేఖర్, కృష్ణారెడ్డి, రాజు, సందీప్, ఉప్పల్ శ్రీను, సతీష్, వెంకటేష్, జె.సునీల్, రాజకుమార్, వెంకటరమణ, అనిల్, సంతోష్, పవన్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు

# సాటిలేని మేటి జ్యోతిశ్శాస్త్ర ఘనాపాఠి

కాలచక్రంతో పాటు గ్రహగతులనూ, జ్యోతిశ్శాస్త్రాన్నీ కూలంకషంగా అధ్యయనం చేసి అక్షరాలకూ, సంఖ్యలకూ బ్రహ్మముడులు వేస్తూ ఒక వ్యక్తి పేరులోంచి వారు పుట్టిన సమయాన్ని వెలికి తీసేందుకు తెలుగు భాషలోని అసంఖ్యాక గుణింతాలతో కూడిన ఒక నిర్దిష్ట సూత్రం రూపొందించి దాని ఆధారంగా జాతకాలను అధ్యయనం చేస్తూ జ్యోతి శ్శాస్త్రంలో ఓ వినూత్న ధోరణిని ప్రవేశపెట్టి ఆ శాస్త్రం విలువను ప్రపంచానికి అందిస్తూ ఎందరికో భవిష్యన్మార్గదర్శకం చేసింది ఒక ఆంధ్రుడేనే విషయం చాలా మందికి తెలియదు. అప్పటి వరకూ అనుసరిస్తున్న గణన పద్దతిలో ఖచ్చితత్వం సరిగా లేక, లోప భూయిష్టమై, తప్పుల తడకలతో నడకలు సాగిస్తున్న ప్రపంచ కాలచక్ర గతులు సరిచేసే నిమిత్తం 45 బి.సి నుంచి 5,555 ఎ.డి వరకూ ఆంగ్ల క్యాలెండర్‌ను సరిదిద్ది సరికొత్త భమిడిపాటి కేలెండర్‌ను రూపొందించిన మేటి విజ్ఞానవేత్త మన తెలుగుబిడ్డ కావడం అది నిజంగా గర్వకారణ అంశం కాక మరేమిటి? సూర్యుని చుట్టూ భూమి చేసే భ్రమణానికి పట్టే సమయం 365.25 రోజులంటూ ప్రపంచం అప్పటి వరకూ నమ్ముతున్న సూత్రాలను తిరగరాసి, ఈ భ్రమణానికి 365.2422 రోజులు పడుతుందంటూ గణిత సూత్రాల ఆధారంగా ఖచ్చితంగా నిరూపించి నిర్ధారించిన మహా శాస్త్రవేత్త, సాటిలేని జ్యోతిశ్శాస్త్ర మేటి ఘనా పాటి భమిడిపాటి రాధాకృష్ణ. భాషా వ్యాకరణ, ఖగోళ, గణితశాస్త్ర సూత్రాలతో అనుసంధానమై నిర్దిష్ట ఫలితాలను నిక్కచ్చిగా అందించే విజ్ఞాన గని అని నిరూపించి, తన వాస్తవిక దృక్పథాన్ని నిరూపించు కున్న వ్యక్తిత్వం ఆయన సొంతం. రాధాకృష్ణ వ్యాకరణ, ఖగోళ, గణిత శాస్త్రాలను అనుసంధానించి అధ్యయనం చేయడం ద్వారా జ్యోతిశ్శాస్త్ర మూలాలను మర్ధించి అసామాన్య జ్యోతిశ్శాస్త్రవేత్తగా ప్రశంసా పాత్రులైనారు. జ్యోతిశ్శాస్త్రంలో పూర్వం నుంచీ ఉన్న ఆ శాస్త్ర గ్రంథాలైన సారావళి, బృహజ్జాతకం, పరాశర గ్రంథం, జాతక మార్తాండ, జాతక సర్వస్వం, జాతక చంద్రిక, కేరలీయం ఇత్యాది గ్రంథాల్లో నిర్దిష్ట అంశంపై పరస్పర విరుద్ధమైన ఫలితాలు పేర్కొనబడడం రాధాకృష్ణ గమనించారు. అనంతరం వాస్తవిక దక్పథంతో ఈ శాస్త్ర గ్రంథాల నిగ్గు తేల్చేందుకు 40 ఏళ్ల పైబడిన వారికి చెందిన 2,600 జాతకాలు, 72 మంది కవలల జాతకాలు సేకరించి పరిశోధించారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న ఇంగ్లీషు




కాలెండర్‌లో తప్పు ఉందని రుజువు చేసి, దానిని సరి చేసుకొనే విధానాన్ని సూచిస్తూ 1990లో "ది భమిడిపాటి కేలెండర్"ను ఆంగ్లంలో పుస్తక రూపంలో ప్రచురించారు. జపాన్, లండన్ లాంటి విదేశాల్లో ఈ క్యాలెండర్ విడుదలై, విక్రయించ బడి సంచలనం సష్టించింది. ప్రపంచంలో ఇటువంటి ప్రయత్నం ఇదే తొలిసారి కాగా అయన అపూర్వ కృషి... విజ్ఞులు, విమర్శకుల మన్ననలందుకుంది. ఇది ఆంధ్రులందరికీ గర్వకారణం. తన మరణాన్ని సూచించేలా అన్యాపదేశంగా సెప్టెంబర్ 4వ తేదీన ఈ లోకాన్ని వదులుతానని ముందుగానే తన డైరీలో రాసుకున్న రాధాకృష్ణ రాతలు ఆయన నుదుటి మీద గీతలేనన్న వాస్తవాన్ని ఎవరూ ఊహించ లేకపోవడం గమనార్హం. భమిడిపాటి రాధాకృష్ణ 24-11-1929 వ తేదీన రాజమండ్రిలో జన్మించారు. అక్కడే శ్రీ వీరేశలింగం ఉన్నత పాఠశాల లోను, తరువాత రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలోను విద్యాభ్యాసం చేసి, 1949లో బీ.ఎస్సీ పట్టభద్రు లయ్యారు. తండ్రి శ్రీ కామేశ్వరరావు ఖ్యాతిగాంచిన హాస్య రచయిత కాగా... ఆయన రచనాభినివేశాన్ని తన జీన్స్‌లోనూ జీర్ణించుకున్నారు రాధాకృష్ణ. భమిడిపాటి రాధాకృష్ణ (నవంబరు 24, 1929 – సెప్టెంబరు 4, 2007) లబ్ధ ప్రతిష్టులైన నాటక, సినీ కథా రచయిత, జ్యోతిష శాస్త్ర పండితుడు, సంఖ్యాశాస్త్ర నిపుణుడు. అయన హాస్య రచయిత. "హాస్య బ్రహ్మ" భమిడిపాటి కామేశ్వరరావు కుమారుడు. రాధాకృష్ణ బహుముఖ ప్రజ్ఞశాలి. ఆయన మొదటి రచన భజంత్రీలు నాటిక. దీన్ని మొదటిసారిగా 25-2-1950 వ తేదీన రాజమండ్రిలో ఆర్ట్స్ కాలేజి పూర్వ విద్యార్థి వార్షికోత్సవ సందర్భంలో ప్రదర్శించారు. అయన 3 నాటకాలు, 6 నాటికలు రచించగా ప్రతీ ఒక్కటీ వెయ్యి ప్రదర్శనలకి పైగా ప్రదర్శింపబడి నాటకరంగ ఖ్యాతిని ఇనుమడింప చేశాయి. అవి కన్నడ, తమిళ, హిందీ భాషల్లోకి అనువాదం అయినాయి. "ఇదేమిటి, కీర్తిశేషులు, మన స్తత్వాలు, భజంత్రీలు, దంత వేదాంతం" వంటి నాటికలు, నాటకాలు వ్రాశారు. రావుగోపాల రావు 'కీర్తిశేషులు' లోని ఒక పాత్ర ధరించడం ద్వారా గుర్తింపు తెచ్చుకుని సినీ పరిశ్రమలోనూ అడుగు పెట్టాడు. 28-1-1952న రాజమండ్రిలో జరిగిన సన్మాన సభలో, ఆ సభకి అధ్యక్షత వహించిన అక్కినేని నాగేశ్వర రావు ఆధ్వర్యాన, రాధాకృష్ణకు "దృశ్య కావ్య ధురీణ" అనే గౌరవ పురస్కారం జరిపారు. నిర్మాత దుక్కిపాటి మధుసూదన రావు ప్రోద్బలంతో సినీ రంగంలోకి ప్రవేశించి 150 సినిమాలకు కథలందించారు. ఇందులో కె.విశ్వనాథ్ తొలి చిత్రమైన "ఆత్మగౌరవం" కూడా ఉంది. బ్రహ్మచారి, కథానాయకుడు, కీర్తిశేషులు, మరపురాని కథ, విచిత్ర కుటుంబం, పల్లెటూరి బావ, ఎదురులేని మనిషి, గోవుల గోపన్న, సీతారామ కళ్యాణం, నారీనారీ నడుమ మురారి, కాలేజీ బుల్లోడు వంటి వాటితో సహా తెలుగు పలు చిత్రాలకు కథలు వ్రాశారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ లకు ఆయన సన్నిహితులు. 1994 తర్వాత క్రమంగా ఆయన సినిమా రంగానికి దూరమయ్యారు. తనకు ఎంతో ఇష్టమైన గణిత రంగంపై మక్కువ చూపారు. భమిడిపాటి రాధాకృష్ణ క్యాలెండర్ పేరిట క్రీస్తుపూర్వం 45 నుంచి క్రీస్తుశకం 5555 వరకు అంటే ఆరు వేల సంవత్సరాల క్యాలెండర్ రూపొందించారు. జ్యోతిష రంగంలో కూడా ఆయనకు పట్టు ఉంది. సంఖ్యాశాస్త్ర పరంగానే కాకుండా చిన్నారుల నామకరణ సమయంలో బియ్యంలో రాసే అక్షరాలను బట్టి కూడా ఆయన జాతకాలు చెబుతారనే పేరు సంపాదించు కున్నారు. ఆయన 79 సంవత్సరాల వయస్సులో రాజమండ్రిలో మరణించారు.

# నిజాం నిరంకుశంపై ఓరుగల్లు అంకుశం ఉమ్మడి జిల్లాలో అడుగడుగునా ఉద్యమ ఆనవాళ్ళు

వరంగల్ ఉమ్మడి జిల్లా అంటే పోరాటాల పురిటిగడ్డ. నాడు నిజాం పాలనకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా రణం పల్లెలున్నాయి. ఆ పోరులో ఎంతో మంది బలయ్యారు. ఉమ్మడి జిల్లాలోని ఖిలావరంగల్ కోట కడవెండి మొదలు.. దేవురుప్పుల, విస్నూరు, పెరుమాండ్ల సంకోస, పరకాల, మొగుళ్లపల్లి, నెల్లికుదురు, కొంకపాక, బయ్యారం గార్ల, బైరాన్ పల్లి ఇలా ఏ ఊరి చరిత్ర చూసినా అప్పటి నిజాం రజాకారుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన దశ్యాలే కనిపిస్తుంటాయి. ఏ గ్రామాన్ని కదిలించిన పోరాట యోధుల వీరత్వం అడుగడుగునా పలకరిస్తుంటాయి. ఆ ఉద్యమ చరిత్ర కలిగిన గ్రామాల్లో నేటికీ నాటి చెరగని జ్ఞాపకాలే తప్ప ఆనవాళ్లు లేవు. ఆ వీరులను స్మరించుకునేందుకు వారి జ్ఞాపకాలకు ఓ రూపాన్ని తీసుకొచ్చేందుకు పాలకులు, దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందనేది వారి వారసుల ఆవేదన. రజాకారులను మురికించిన "పోరు" గల్లు 77 సంవత్సరాలకు పూర్వం నాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ ప్రాంత ప్రజల పరిస్థితి ఆనాటి పెద్దల ద్వారా తెలుసుకుంటే శరీరం గుగురు పొడుస్తుంది. ఈ సాయుధ రజాకారులు సాగించిన దురంతాలు, దోపిడీలు, గృహ దనాలు, స్త్రీల మానభంగాలు, యువకులను తుపాకులతో కాల్చి చంపడాలు వీరికి నిత్య కృత్యాలైనవి. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో ఏర్పడిన స్టేట్ కాంగ్రెస్ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా సత్య గ్రహాల ద్వారా నిరసన ప్రకటించి తెరసాల పాలయ్యారు. మరికొందరు కాంగ్రెస్ నాయకులు నిజం స్టేట్ బోర్డర్ దాటిపోయి క్యాంపులు నిర్వహించి సాయుధ పోరాటాలతో నిజాం ఆస్తులకు నష్టం కలిగించే కార్యక్రమాలు చేపట్టారు. వీరిలో సర్దార్ జమలాపురం కేశవరావు, టి. హయగ్రీవ చారి, బొమ్మగంటి సత్యనారాయణ పాత్ర గణనీయమైనది. నిజం వ్యతిరేకతను ప్రదర్శించిన ఆర్య సమాజం పాత్ర ప్రశంసించ దగినది. అందులో నారాయణరావు పవర్ (వరంగల్), జగదీష్ ఆర్య (హైదరాబాద్), గండయ్య (రంగారెడ్డి జిల్లా) అగ్ర గన్యులు. నిజాం కారు వెళుతున్న దారిలో కాపుకాసి బాంబులు వేసినారు. కానీ ఈ ప్రయత్నం విఫలమవడంతో ఈ ముగ్గురిని అక్కడికక్కడే రాజ ద్రోహం నేరం కింద నిర్బంధించి చెరసాలకు పంపించారు. 1946లో కమ్యూనిస్టు పార్టీని, ఆంధ్ర మహాసభను నిజాం ప్రభుత్వం నిషేధించింది. దీంతో కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటం చేపట్టింది. కమ్యూనిస్టు పోరాటం ఒక దిక్కు స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహం మరో దిక్కు. ఆర్య సమాజం ప్రజలలో స్వాతంత్ర్య పిపాసను ప్రజల్చడం ఇవన్నీ కలిసి నిజం పాలకులకు దడ పుట్టించింది. దీంతో నిజాం పోలీసుల సాయుధ రజాకార్ల హింసకాండ పెరిగిపోయింది. దీనికి ప్రతీకారంగా ఊరూరా సాయుధ దళాలు ఏర్పడ్డాయి. స్త్రీలు సైతం రోకలిబండలతో, కారంపొడితో తమ పాత్ర నిర్వహించారు. కమ్యూనిస్టులను నిషేధించటంతో సాహిద దళాలు అజ్ఞాతంలోకి వెళ్లి పోవడంతో గ్రామాలలో ముసలివారు, పిల్లలు, స్త్రీలు మాత్రమే మిగిలిపోయారు. సాయుధ దళాల ఆచూకీ తెలుపుమంటూ నిజాం పోలీసులు స్త్రీలను అనేక అత్యాచారాలకు గురి చేశారు. పోలీసులను ఎదిరించే వారు లేక రజాకారుల ఆగడాలకు అడ్డు లేకుండా పోయింది. వరంగల్ జిల్లాలోని చేర్యాల ప్రాంతంలోని మద్దూరు, ముస్త్యాలా, నిర్మల్, సలాక్ పూర్, వర్ధన్నపేట నియోజకవర్గంలో చౌటపల్లి, అన్నారం, కొండాపురం, కొలన్ పల్లి వందలాది గ్రామాలలో రజాకారుల దొరల భూస్వాముల చేతుల్లో సర్వం కోల్పోయిన మహిళలందరూ ఉన్నారు. వరంగల్ జిల్లా విసునూరు గ్రామానికి చెందిన దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలు చెప్పవలసినవి కావు. అతనిని ఎదిరించిన వారి నిందరినో తన గుండాల ద్వారా హతమార్చినవాడు. విసునూరు గ్రామానికి చెందిన దొడ్డి కొమరయ్యను చంపించినాడు. పాలకుర్తికి చెందిన అయిలమ్మ, వెంపటి గ్రామానికి చెందిన చంద్రమ్మలను దేశ్ ముక్ నానా ఇబ్బందులకు గురి చేసినాడు. ఈ దేశ్ ముక్ కొడుకు బాబు రెడ్డి తన కంట్లో పడిన ఏ స్త్రీని వదిలిపెట్టలేదు. ఎందరో స్త్రీలను మానభంగాలకు గురిచేశాడు. ఈ బాపురెడ్డి లాంటి దొరలు వారి దాపదారులు హైదరాబాద్ సంస్థాన ప్రజలను హింసలకు గురి చేసినారు. వరంగల్లోని ఖిలా వరంగల్ లో రజాకార్ల నాయకుడు లకిడి మాస్టర్ నాయకత్వంలో రజాకార్లు చేస్తున్న దౌర్జన్యానికి ఎదురు నిలిచిన బత్తిని మొగిలయ్య పై సాయుధ రజాకార్ల దాడి చేయగా ఒంటరిగా పోరాడి అమరుడైనాడు. 1946 లో ఆయన హత్యకు ప్రతీకారంగా వరంగల్ నగరంలోని చైతన్యవంతులైన యువకులు ఇటికాల మధుసూదన్ రావు నాయకత్వంలో చెరుకు కాంతయ్య, భూపతి కృష్ణమూర్తి, మాచర్ల లింగయ్య, ఆరెల్లి బుచ్చయ్య, ఆడలా సత్యనారాయణ మొదలగువారు రజాకారుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. జలియన్వాలా బాగ్ లాంటి దంతాలు తెలంగాణ ప్రాంతంలో అనేకం జరిగినవి. పరకాల, బైరాన్ పల్లి గ్రామాలలో ఎలాంటి హెచ్చరికలు లేకుండా సాయుధ పోలీసులు, రజాకార్లు ప్రవేశించి నిరాయుధులైన ప్రజలపై తుపాకీ కాల్పులు జరిపి సుమారు 100 మందిని పొట్టన పెట్టుకున్నారు. చౌటపల్లి లో 14 మంది అమాయక యువకులను కమ్యూనిస్టులని కట్టేసి కాల్చి చంపినారు. ఇలాంటి ఉదంతాలు హైదరాబాద్ సంస్థానంలో కోకొల్లలు. 1947 జులై 4 దొడ్డి కొమురయ్య త్యాగఫలం జనగామ తాలూకా దేవరుప్పులలోని కడవెండి కి చెందిన 18 ఏళ్ల యువకుడు దొడ్డి కొమరయ్య వీర మరణం చరిత్రగా నిలిచింది. రజాకార్లు పెరమరెడ్డి మోహన్ రెడ్డిని చంపాలని నిర్ణయించుకుని ఇళ్లపై రాళ్లు వేశారు. మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు కర్రలతో నాలువేస్తున్న స్థలం వద్దకు బయలుదేరారు. ఆ దాడి వార్త ఊరంతా విస్తరించింది. ఇంట్లో భోజనం చేస్తున్నా దొడ్డి కొమరయ్య వెంటనే బయలుదేరి ఊరేగింపులో చేరారు. రజాకార్లు జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందారు. ఆయన మరణం ఎంతో మందిని కలిచింది. ప్రస్తుత పరిస్థితి కడవెండిలో దొడ్డి కొమరయ్యకు సంబంధించి స్థూపం ఉంది. దేవురుకులలోను పదిమంది పేర్లతోనూ స్తూపం ఏర్పాటు చేశారు. 1947 సెప్టెంబర్ 2 పోరాటయోధుల గుర్తు అమర ద్వామం పరకాల లోని విశాల మైదానంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడానికి వేలాదిగా వివిధ గ్రామాల ప్రజలు చేరుకున్నారు. ఆ ప్రజలను చూసిన అప్పటి తాసిల్దార్ (ఎమ్మార్వో) నిజాం సిపాయిలకు ఖజానా కొల్లగొట్టడానికి వస్తున్నారనే సమాచారం అందించారు. దాంతో అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ జియా ఉల్లా కాల్పులు జరపడంతో క్షణాల్లో ఆ ప్రాంతం మరు భూమిగా మారింది. ఈ సంఘటనలో ఒకే చోట 13 మంది పోరాటయోధులు మృతి చెందారు. అమరుల జ్ఞాపకార్థం అక్కడ అమర ధామాన్ని మాజీ కేంద్రమంత్రి సిహెచ్ విద్యాసాగర్ రావు ఏర్పాటు చేశారు. దీనిని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి అమరధామం పక్కనే పిల్లల పార్కు ఉంటుంది. దీనిని అభివృద్ధి చేయాలి. 1947 సెప్టెంబర్ 12 చెట్టుకు కట్టేసి ముగ్గురిని కాల్చి చంపారు. భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి, లక్ష్మీపురం, రంగాపురం గ్రామాలకు చెందిన పోలీస్ పటేల్ అమరుద్దీన్ ఆగడాలను భరించ లేని రంగాపురానికి చెందిన సూర్యని సీతారామారావు, వల్లూరి బుచ్చి రామారావు, పైడిపల్లి గ్రామానికి చెందిన మనోహర్ రెడ్డి కలిసి అమరుద్దీన్ ను హత్య చేశారు. దానికి ప్రతీకారంగా రజాకారులు ఆ ఊరిపై దాడి చేశారు. ఆ ముగ్గురి ఆచూకీ చెప్పాలంటూ ప్రజలను చిత్రవధ చేశారు. ఎదురు తిరిగిన వర్థిల్లు వీరయ్య, ఆకుతోట మల్లయ్య, ఎండి రాజ్ మహమ్మద్ ను చెట్టుకు కట్టేసి తుపాకితో కాల్చి చంపారు. ఇప్పటికీ మీరు పేర్లు పరకాలలో నిర్మించిన అమరధామం శిలాఫలకంలో ఉన్నాయి. ఆ గ్రామాల వారి ఆనవాళ్లు ఆనాటి గుర్తులు ఏమీ లేవు. 1948 జనవరి 5 దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా ఒక్కటై బయ్యారం మండల ప్రజలు పోరాటం చేశారు. బండ్లకుంట ప్రాంతంలో నిజాం రాక్షస నూకల తుపాకీ గుండ్లకు బయ్యారం, బండ్లకుంట, కట్టుగూడెం, జిగ్న తండా, బాలాజీ పేటకు చెందిన 20 మంది బలయ్యారు. ఒకే చితిపై వారిని దహనం చేశారు. అమృత్వానికి ప్రత్యేకగా బయ్యారంలో 1969 ఏప్రిల్ 1న వారి పేర్లతో తెలంగాణలోనే తొలి అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అది శిధిలావస్థకు చేరుకుంది. బయ్యారంలో స్మృతి వనం ఏర్పాటు చేసి వారి పేర్లతో రాతి స్తూపం ఏర్పాటు చేసేందుకు పాలకులు, దాతలు ముందుకు రావాలి. 1948 మార్చి 15 సామూహిక దహనం చేశారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో కొంకపాక, చౌటపల్లి గ్రామాల్లో రజాకారులు చేసిన హత్యోదంతం నేటికీ మర్చిపోని ఘటన. కొంకపాక గ్రామంలో 15 మంది పక్కనే ఉన్న చౌటుపల్లి గ్రామంలో 32 మందిని దారుణంగా కత్తులతో పొడిచి చంపారు. మృతదేహాలను ఒకచోట వేసి గుర్రాలతో తొక్కించి సామూహిక దహనం చేశారు. కొంకపాక గ్రామంలో శాతని రంగయ్య, అల్వార్ తిరుపతయ్య, రాయబారి లక్ష్మీపతి, పిల్లమర్రి వెంకటేశం, జంగా శంకరయ్య, బోయినపల్లి ఎల్లయ్య, వెంకట్రామయ్య, పాకాల రామయ్య, ఎర్రం శెట్టి మల్లయ్య, రాచూరి దూడయ్య లు అమరులయ్యారు. కొంకపాకలో అమరుల పేర్లతో శిలాఫలకం ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది స్థానికులు నివాళులు అర్పిస్తున్నారు. చౌటపల్లి లో ఇంకా నిర్మించలేదు. ఈ రెండు గ్రామాల్లో పోరాట యోధుల సుందరకార్థం స్మృతి వనం ఏర్పాటు చేయాలి. వారి పేర్లతో ప్రాక్టీస్ స్తూపం ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలి. 1948 సెప్టెంబర్ 2 నిచివేత ఉన్నచోట ఉద్యమం గుర్తుకొస్తుందని చెప్పడానికి పెరుమాండ్ల సంకీస గ్రామం ఉదాహరణ ప్రజలను చైతన్యపరచడంలో స్థానికుడైన తుమ్మ శేషయ్య దళనాయకుడిగా కీలకపాత్ర పోషించేవారు. ఆయన నేతృత్వంలోని దళాలేవి సమీపంలో లేకపోవడంతో రజాకారులు గ్రామాన్ని చుట్టుముట్టి నిరాయుదులైన గ్రామస్తులను నిర్బంధించారు. కొందరు యువకులను సమీపంలోని బందెలదొడ్డి వరకు తీసుకెళ్లి ఒంటి కాలిపై నిలబెట్టి తుపాకులతో కాల్చారు. కొందరు అక్కడికక్కడే మరణించగా మరికొందరు గాయపడ్డారు. వీరిని కూడా అక్కడొక గడ్డివాము పైకి విసిరి నిప్పంటించారు. ఈ ఘటనలో నాడు 16 మంది ప్రాణాలు కోల్పోయారు. 1994 మే 19న ఏర్పాటుచేసిన అమరవీరుల స్తూపం తప్ప ఎలాంటి ఆనవాళ్లు లేవు. 16 మంది అమరవీరుల జ్ఞాపకంగా దాతలు స్పందించి వారి స్మృతి వనం నిర్మించాలి. భవిష్యత్తు తరాలు ఈ యోధులను స్మరించుకుంటారు. డోర్నకల్ తెలంగాణ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కొమురయ్యతో పాటు ఊరేగింపులో పాల్గొన్న వాలంటీర్లు జంపాల లింగయ్య, వేషపల్లి కొండయ్య, పైళ్ల యాదగిరి, లాల్లమారెడ్డి కొండల్ రెడ్డి పాలకుర్తిలో విసునూరు దేశ్ముక్ కు వ్యతిరేకంగా 1932 నుంచి 1942 వరకు పోరాడి అమరుడైన యువకుడు బందగి ఉమ్మడి జిల్లాలో అడుగడుగునా ఉద్యమ ఆనవాళ్లు.

**కొలనుపాక కుమారస్వామి 996370669 వరంగల్.**

## గణనాధుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** గణనాధుని కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ బిజేఆర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పత్తికుంటలో నిమజ్జన ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, : సూర్యా ప్రతినిధి** పత్తికుంటలో నిమజ్జన ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పత్తికుంటను సందర్శించారు. వచ్చే భక్తుల సౌకర్యాలు తెలుసుకొని అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, రవీందర్, డివిజన్ బిజెపి అధ్యక్షులు సందీప్ ముదిరాజ్, ఈ వేణు, ఎన్ జగన్, రఘుమా రెడ్డి, ఎడ్లపాడు రవి, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ధన్యవాదములు

## ప్రజా సేవకే వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్



**గండిపేట్, : సూర్యా ప్రతినిధి** ప్రజా సేవకే వీ ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ప్రత్యేకంగా దృష్టి పెడుతుందని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు అన్నారు. సేవా సంస్థ మణికొండ వారి ఆధ్వర్యంలో మర్రిచెట్టు కూడలి సమీపాన గల మున్సిపల్ కమ్యూనిటీ హాల్‌లో మెడ్కేర్ డయాగ్నోస్టిక్ ఓయూ కాలనీ వారి సహకారంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎం.వివేక్, బి.మహేశ్, సాయితేజ, శివ శంకర్, బీకేశ్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్, సహచర అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమతో పాటు ప్రజా సేవ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సహచర ట్రస్టీలు తబ్రేజ్ హుస్సేన్, దిలీప్ కక్కడ్, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ద

## ఉపాధ్యాయ దినోత్సవానికి హాజరు కావాలని ఎమ్మెల్యేను కోరిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు



**గండిపేట్, : సూర్యా ప్రతినిధి** ఈ నెల నిర్వహించబోయే ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవానికి హాజరు కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను ఆహ్వానించడం జరిగిందని ఎంఈవో సునీల్ కుమార్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 11 వ తేదీన గండిపేట మండలంలో జరిగే మండల ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవానికి హాజరు కావాలని కోరామన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో కొనసాగుతున్న ఎస్సీ(మాల) కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 03(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జనగాం గ్రామంలో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు కావడంతో ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కొబ్బరి కాయలు కొట్టి ప్రధాన ముఖద్వారం ఏర్పాటు చేశారు.అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు చేయడంతో ఈరోజు పనులు ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తిచేసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై కమ్యూనిటీ హాల్ ను ప్రారంభిస్తారని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రవి,ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ అధ్యక్షులు మంచాల గాలయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,మాజీ గ్రామ శాఖ



అధ్యక్షులు గడ్డం యాదగిరి, సిపిఐ నాయకులు మంచాల జంగయ్య, మంచాల సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకయ్య గడ్డం మల్లయ్య ఎర్ర లక్ష్మయ్య నేరడి నరసింహ తొలుపూరి యాదగిరి,మంచాల దశరథ, కానుగుల వెంకటయ్య,గడం వీరయ్య, మాజీ వార్డ్ సభ్యులు మంచాల ఏసు, యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ మధు, నాయకులు మంచాల నర్సింహా, గిరి శంకరయ్య, గిరి లక్షమయ్య, మంచాల గోపాల్, మంచాల పరమేష్,మంచాల రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపురం ఉసిల్ల వాగుపైన హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు
కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

**భువనగిరి, సెప్టెంబర్ 03(ప్రభాత సూర్య):** భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలోని ఉసిల్ల వాగు పైనుండి ప్రయాణికులు రాకపోకలు కొనసాగించడానికి " హై లెవెల్ బ్రిడ్జిని " నిర్మాణం చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం సిపిఎం బస్వాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఉసిల్ల వాగు పై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని కాల్వపైన ఉన్న చిన్న బ్రిడ్జి పైన నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ్మా పాల్గొని మాట్లాడుతూ బస్వాపురం గ్రామంతో పాటు ముత్తిరెడ్డిగూడెం, దాతర్ పల్లి గంగసానిపల్లి, జంగంపల్లి రాళ్లజనగాం గ్రామాలకు సంబంధించిన వందలాదిమంది ప్రజలు, వెహికల్స్ నిత్యము జిల్లా కేంద్రమైన భువనగిరితో పాటు వివిధ ప్రాంతాలకు ఈ రోడ్డు వెంటా ప్రయాణం కొనసాగిస్తున్నారని తెలిపారు. బస్వాపురం ప్రభుత్వ పాఠశాలకు గ్రామ విద్యార్థులతోపాటు హుస్నాబాద్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, ముంపు గ్రామమైన తిమ్మాపురానికి సంబంధించి అనేకమంది విద్యార్థులు కూడా ఆ రోడ్డులోని ఆవాగు దాటి స్కూలుకు వస్తారని తెలిపారు. వందలాది మంది విద్యార్థులు పై చదువుల కోసం, ఉపాధి కోసం అనేక మంది కార్మికులు, వృత్తిదారులు, పాల, కూరగాయల రైతులు నిత్యము భువనగిరి పట్టణానికి రాకపోకలు కొనసాగిస్తారని వీరందరూ కూడా చిన్నపాటి వర్షం పడిన, బస్వాపురం ప్రాజెక్టు నుండి ముత్తిరెడ్డిగూడెం, రాయగిరి చెరువులోకి కాల్వవ నుండి నీళ్లు వదిలన ఆ వాగు వంతన దాటే పరిస్థితి ఉండదని అన్నారు. వర్షాలు వచ్చినప్పుడు చుట్టూ 15, 20 కిలోమీటర్లు తిరిగి ప్రయాణం కొనసాగించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వెలిబుచ్చారు. వాగు వచ్చినప్పుడు దానిని దాటుచుండగా అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నారని, వాగు అవతల భాగంలో పంట పొలాలు ఉన్న రైతులు, పాడి రైతులు కూడ ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉసిల్ల వాగుపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని తెలిపారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ విషయం గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మాటలతో కాలయాపన



చేసిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమన్న బాధ్యత తీసుకొని బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు మద్యపురం బాల్ నరసింహ, శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, నాయకులు నరాల చంద్రయ్య, చిక్కుల రాజు, నరాల కొమరయ్య, దుర్గపతి శ్రీను, చిక్క మహేష్, ఎలగల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివన్న గూడెం ఎత్తిపోతల ద్వారా రాచకొండ గుట్టల్లో రిజర్వాయర్ ఏర్పాటు చెయ్యాలి

నారాయణపురం మండల రైతాంగానికి సాగునీరు అందించాలి
-నాగం వర్షిత్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 03( ప్రభాత సూర్య):** బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురం మండలం సస్థానిక సమస్యల మీద నిరసన ర్యాలీ,తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నారాయణపురం మండలం హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్నా ఇటు కృష్ణానది అటు మూసీ నదికి మధ్యలో ఉన్న ఈ మండలంలోని గ్రామాలు ఎడారులను తలపిస్తున్నాయని ఇక్కడ రైతులు సాగునీరు లేక హైదరాబాద్ వలస వెళ్లి కూలీ పనులు చేసుకునే దౌర్భాగ్య పరిస్థితి ఇక్కడి రైతన్నలకు ఉన్నదని ఆ సమస్యను తీర్చడం కోసం నారాయణపురం మండలానికి శివన్న గూడెం ప్రాజెక్టు నుండి ఎత్తిపోతల ద్వారా రాచకొండ గుట్టల్లో రిజర్వాయర్ ను ఏర్పాటుచేసి అక్కడి నుండి గొలుసుకట్టు చెరువుల ద్వారా నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలకు సాగునీరును అందించడం ద్వారా రైతాంగానికి మేలు జరగడంతో పాటు ఈ ప్రాంత భూగర్భంలో ఉన్న ఫ్లోరైడ్ భూతాన్ని తరిమి కొట్టవచ్చునని ఆయన అన్నారు. అదేవిధంగా మండల కేంద్రం నుండి జనగాం గట్టుపల్ చండూరు వరకు గుడిమల్కాపురం నుండి సర్వేల్ గుజ్జ మునుగోడు వరకు ఉన్న రోడ్లను విస్తరించాలని వాటితో పాటుగా వివిధ గ్రామాలలోని లింకు రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఉమ్మడి నల్గొండ జిల్లాలో పేరుకు ఇద్దరు మంత్రులు ఉన్నా ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం సిగ్గుచేటని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు ఉత్తంకుమార్ రెడ్డిలను దుయ్యబట్టారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని అందులో ప్రధానమైనటువంటి మహాలక్ష్మి పథకం ద్వారా 2500 ప్రతి మహిళకు ప్రతి నెల అందించాలని, 4000 రూపాయల పింఛన్లు వెంటనే అమలు చేయాలని, రైతు రుణమాఫీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని,కౌలు రైతులకు 15000 రూపాయలు వెంటనే అందించాలని, వ్యవసాయ కూలీలకు 12,000 రూపాయలను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని, కాలేజీకి వెళ్లే విద్యార్థులకు స్కూటీలు పాటుగా తులం బంగారం అందించాలని,చేనేత కార్మికుల లోన్లను మాఫీ చేయాలని,గీత కార్మికులకు టీవీఎస్ ఎక్సెల్ తో పాటు సేఫ్టీ కిట్లను అందించాలని, విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని,ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ హామీలన్నీ నెరవేర్చలేనియెడల ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ఉద్యమిస్తూనే ఉంటుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నారాయణపురం మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు




వీరారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, వంగరి రఘు, తంగేళ్ల సత్తయ్య, జక్కర్తి బిక్షం,నందగిరి జగత్ కుమార్, ఆత్కూరి రాములు, బండమీది కిరణ్, చిలువేరు వెంకటేష్, గొల్లూరి యాదగిరి సాగర్, సంపతి సుధాకర్ రెడ్డి కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్, ఎలిజాల శీను ,సుర్వి వెంకటేష్ గౌడ్ భూసా శ్రీను, నర్రి లక్ష్మీనరసింహ, కోడూరు బీరయ్య, సూరపల్లి సరిత జవహర్, జర్పుల వినోద్ కుమార్, ఉప్పాగుల గిరిబాబు గౌడ్, కొర్ర నరేందర్ నాయక్, ఆంబోతు హాతిరాం నాయక్, గూడూరు మంజునాథ్ రెడ్డి, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, బద్దం యాదయ్య గౌడ్, వీరమళ్ళ జంగయ్య గౌడ్, సుర్వి లింగ స్వామి గౌడ్, గూడెల్లి బాలరాజు, శిఖలం మెట్ల వెంకటేష్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, భూత్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పాపిరెడ్డి నగర్ లంబోదరుడి మండపాల్లో ప్రత్యేక పూజలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (ప్రభాత సూర్య) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 6బి బ్లాక్,14బి బ్లాక్,15, 16 మధ్యన సెంటర్ రోడ్డులో,17బి బ్లాక్,17సి బ్లాక్,18బి బ్లాక్,20 సెంటర్ రోడ్డు, ఆస్బెస్టాస్ కాలనీ వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి తో కలిసి శేరిలింగంపల్లి శాసన సభ్యులు, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు అరెకేపూడి గాంధీని, శ్రీధర్ రెడ్డినీ గణేష్ మండప నిర్వహకులు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఆన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరెకేపూడి గాంధీ, శ్రీధర్ రెడ్డి ఆ మహా గణపతి స్వామివారిని ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, చంద్రకాంతరావు, ఇబ్రహీం, ఎల్లంనాయుడు, చితుమర్తి రాజు, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి,దొడ్ల



రాంరెడ్డి, మాయ రాజయ్య, బాలు యాదవ్, నరేష్, రమేష్ యాదవ్ , చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, సుధాకర్, ఎడ్ల సంపత్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాలనర్సయ్య, వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, డాకురి అక్కిరెడ్డి, చర్ల సత్యనారాయణ రెడ్డి, కిరణ్, మల్లేశ్ యాదవ్,శరత్ రెడ్డి, సాయి, సంతోష్ గుప్త, రాజనర్సింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బి వి కె శ్రీకాంత్, నరేష్, సంతోష్, కూర జగదీశ్వర్, వెంకట్ రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, రవి, దామోదర్ రెడ్డి, కిశోర్, విక్రమ్, జగన్ మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, టి వి పద్మ, లక్ష్మమ్మ యాదవ్, శోభకృష్ణా రెడ్డి, పద్మ, భూ లక్ష్మీ, ప్రభావతి నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.


## రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నాగమణి నియామకం

? తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
?? జిల్లా సంయుక్త కార్యదర్శిగా సత్యనారాయణ



**రంగారెడ్డి,సెప్టెంబర్ 03( ప్రభాత సూర్య):** రంగారెడ్డి జిల్లా కమిటీ విస్తరణలో భాగంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మరాజు కృష్ణ అధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండలం గ్రీన్ హిల్స్ కు చెందిన సోమరాజు నాగమణికి రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా సోమరాజు సత్యనారాయణకు రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ గోపి రజక, జిల్లా అధ్యక్షులు బొమ్మరాజు కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బాచిపురి వెంకటయ్య చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఆదేశానుసారం పనిచేస్తామని వారన్నారు. రాష్ట్ర జిల్లా కమిటీల తరపున నూతన సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దవూరె బ్రహ్మయ్య, సోషల్ మీడియా ఇంచార్జీ బంగారుగడ్డ దశరథ్, రచయిత మద్దురి మహేష్, రావిచెడు అధ్యక్షులు సోమరాజు రవి కుమార్, ఉపాధ్యక్షులు పాండు, దేవేందర్, కార్యవర్గ సభ్యులు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పెదిరి పహాడ్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్వో



**మద్దూర్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని పెదిరిపాడు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్రమోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ఎలా నిర్వహిస్తున్నారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మందులు అందుబాటులో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం లక్ష్మీరాజ్యం సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఏ. బ్లాక్ అసోసియేషన్ అధ్యక్షులు శివకుమార్



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**శేరిలింగంపల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ బి .బ్లాక్ నాలుగో గల్లీలో ఏ. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వినాయకుడి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ. ప్రసాద్ రావు. ఎల్లారెడ్డి. ఓబుల్ రెడ్డి. నాయుడు. నరసింహారెడ్డి. దయాకర్.చంద్ర మౌళి. శ్రీనివాస్. గణేష్ యాదవ్. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్కూల్ గేమ్స్ పెడరేషన్ క్రీడలు

?? ముఖ్య అతిథులుగా హాజరై గెలుపొందిన విద్యార్థులకు తన సొంత ఖర్చులతో బహుమతులు అందచేసిన మాజీ జెడ్ పి టి సి. పాశం సురేందర్ రెడ్డి



**మర్రిగూడ సెప్టెంబర్ 3 (ప్రభాత సూర్య)** ?? స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల స్థాయి క్రీడలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిధిలుగా మాజీ నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి .పాశం సురేందర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వల్ల శరీర దారుఢ్యత పెరుగుతున్నదని,మంచి క్రమశిక్షణ వస్తుందని ఆరోగ్యం మెరుగుడుపడుతుందని మానసిక ప్రశాంతత కలుగుతుందని, అన్నారు గెలువాలనే పట్టుదల పెరుగుతుందని అన్నారు, విద్య తో పాటు క్రీడాలలోను రానించాలని అన్నారు ఈ ఆటల పూర్తి సామాగ్రి బహుమతులను తన సొంత ఖర్చులతో పాశం సురేందర్రెడ్డి అందచేశారు మండల ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం కోసం నా పూర్తి సహకారం ఉంటుందని పాశం సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో మండలంలో ఉన్న ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు రెండు ప్రాథమికొన్నత పాఠశాల ల విద్యార్థులు ఆటల పోటీలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో. విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు, పందుల పాండు గౌడ్, మాజీ మోడల్ స్కూల్ ఛైర్మెన్ కృష్ణ, జావెద్, మాదగోని లింగయ్య, , పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపుసింగ్, పిజికల్ డైరెక్టర్ వేదావతి, ,ఉపాధ్యాయులు మాస బాలరాజు, జంగయ్య, హనుమంత్, కృష్ణారెడ్డి, అన్ని పాఠశాల ల పి, డి లు , సురేందర్ రెడ్డి అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం





**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ డివిజన్ పరిదిలో లో నీ సైబర్ హిల్స్ రోడ్ నెంబర్ 09 లో శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ దైవచింతను అలవర్చుకోవాలి ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులు పిల్లలను, యువకులను సమైక్యపరిచే ఉత్సవం

కెపిహెచ్బి ట్రాఫిక్ సిఐ వి జానయ్య ,

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్. చలపతిరావు





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (ప్రభాత సూర్య) :**గణపతి నవరాత్రులు పిల్లలను, యువకులను సమైక్యపరిచే ఉత్సవం అని కెపిహెచ్బి ట్రాఫిక్ సిఐ వి జానయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ చలపతిరావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోగల వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధునికి బుధవారం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమానికి కెపిహెచ్బిసిఐ వి జానయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ చలపతిరావు ముఖ్య అతిథులుగా హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు వారికి ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయుల ముఖ్య పండుగలలో వినాయక చవితి ఒకటని, తల్లి రక్షణకు ప్రాణమిచ్చి, మాతృ వాక్పరిపాలన కొడుకుగా నిలిచి, తల్లిదండ్రులే విశ్వరూపమని తెలియజేసిన ' వినాయకుడు ' పూజనీయుడు. వినాయకుని ఆశీస్సులుంటే ప్రతికార్యం విజయవంతం అవుతుందన్నారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం జనరల్ సెక్రెటరీ ఆకుల బాలకృష్ణ, హైదర్ నగర్ టాటా మ్యాజిక్ యూనియన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్, సోమయ్య, యాకయ్య, మహిపాల్, ప్రశాంత్ రెడ్డి, వెంకటేష్, పుల్లయ్య, జానయ్య, నరేష్, జేగ్గ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యపై ఆసక్తికి బోధనోపకరణాలు దోహదం చేస్తాయి

-తంగడపల్లి జడ్పీహెచ్ఎస్ లో బోధన సామాగ్రి మేళా...

-చౌటుప్పల్ ఏసిపి పి మధుసూదన్ రెడ్డి





**చౌటుప్పల్. సెప్టెంబర్ 3. ప్రభాత సూర్య:** విద్యార్థులు విద్యపై ఆసక్తికి బోధనోపకరణాలు ఎంతో దోహదపడతాయని చౌటుప్పల్ ఏసిపి పి మధుసూదన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు టి ఎల్ ఎం మేళాలను అన్ని మండలాలలో నిర్వహించాలని ఆదేశించడం వలన బుధవారం చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామం జెడ్ పి హెచ్ ఎస్ ఆవరణలో మండలస్థాయి బోధన సామాగ్రి మేళను మండల విద్యాధికారి ఈ గురువారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ ఏసిపి పి మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మధ కుమార్, ఆర్డిఓవి శేఖర్ రెడ్డి, ఎంపీడీవో బి సందీప్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పలువురు ముఖ్య నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించి వినూత్న పద్ధతిలో ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనోపకరణలను తిలకించారు. మండలంలోని పాఠశాలల నుండి ఉపాధ్యాయులు తయారుచేసి స్టాలలో ప్రదర్శించిన బోధనోపకరణాల ఉపయోగాలను సందర్శకులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా ఏసీపీ పి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులు, ఉన్నత విద్యావంతులు ఉన్నారని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆదునాతన పద్ధతులు, చేతితో తయారు చేసిన బోధనో పకరణాలతో విద్యాబోధన చేసి తీర్చిదిద్దడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బాధ్యతతో నాణ్యమైన విద్యను నేర్పించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. టిఎల్ఎం బోధనోపకరణాలను వీక్షించి ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. టి.ఎల్.ఎమ్ మేళాలో ఉపాధ్యాయులు ప్రదర్శించిన బోధనోపకరణములలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి జిల్లాలో జరగబోయే బోధనోపకరణలపై ఉపాధ్యాయులు ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకొని వారి పాఠశాలలో అమలు చేయడానికి సులభం అవుతుందని మండల విద్యాధికారి గురువారావు తెలిపారు. దీనిలో గెలుపొందిన వివిధ పాఠశాలలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులను ఉపాధ్యాయులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, పి ఆర్ టి యు మండల జనరల్ సెక్రెటరీ వనం విజయమ్మ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి వెంకటరెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ ఎస్ పరమేశం, తపస్ జిల్లా నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, ఎస్ జి టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల దశరథ, టిటియు జిల్లా జనరల్ సెక్రెటరీ ఎం జైపాల్ రెడ్డి, డిటిఎఫ్ మండల బాధ్యులు శారద, డిఆర్పి సంధ్య,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివకుమార్, భార్గవి, ఆర్పీలు రామిరెడ్డి, వెంకటేశం, రామ్మూర్తి, ఐ శ్రీనివాస్, రామలింగం, ప్రసాద్, శెట్టి శ్రీనివాస్, లింగస్వామి,దుర్గయ్య, గిరిధర్ బాబు, సత్యనారాయణ, మండలంలోని 36 ప్రాథమిక ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బ్యాంకు సాంకేతితపై విద్యార్థులకు అవగాహన





-యాక్సిస్ బ్యాంకును సందర్శించిన ట్రినిటీ విద్యార్థులు

**చౌటుప్పల్.సెప్టెంబర్ 03. ప్రభాత సూర్య :** బ్యాంకు లావాదేవీలు ,జాగ్రత్తలు, కొత్తగా వస్తున్న మార్పులు, సాంకేతికత, బ్యాంకులలోని సౌకర్యాలను, బ్యాంకులలోని వివిధ విభాగాలు, బ్యాంకులలోని జమా ఖర్చుల ఫారాలు నింపడం ,ఇతర సౌకర్యాలను విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ట్రినిటీ విద్యాసంస్థ యాక్సిస్ బ్యాంక్ సౌజన్యంతో యాక్సిస్ బ్యాంకును విద్యార్థులతో సందర్శించి అక్కడ సాంకేతిక వివరాలను తెలుసుకున్నారు. బ్యాంకు హెడ్ ఆఫీసర్ విద్యార్థులకు వివరాలను జాగ్రత్తగా వివరిస్తూ యూపీఐ ట్రాన్సాక్షన్ల లావాదేవీలలో జరిగే ఓటీపీలను నమూనా పద్ధతి ద్వారా వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో 18 సంవత్సరాలు నిండని పిల్లలు ఫోన్లు వాడొద్దని, పై విషయాలు కేవలం విద్యార్థుల అవగాహనకు మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది, ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జుని మంజుల, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీ బి కృష్ణారావు, అధ్యాపకులు వెంకటేష్ , శ్రీహరి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి కాలనీలో గణపతి పూజా కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో బి.ఆర్. ఎస్ సీనియర్ నాయకులు సాయినందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాపిరెడ్డి కాలనీ లో కొలువుదీరిన గణపతి పూజా కార్యక్రమం కు బి ఆర్ఎస్ నాయకులు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు.సాయి నందన్ ముదిరాజ్ ఘనంగా పూలతో వారికి స్వాగతం పలికి శాలువా తో సత్కరించి స్వామి వారి సన్నిధిలో అర్చక బృందం చే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను అందజేశారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ అందరికీ విఘ్నాలు తొలగించి ఆ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళల మీకు మీ కుటుంబ సభ్యులు తలపెట్టే కార్యాలలో విజయాలు సాధించాలని స్వామి వారిని కోరుకున్నాం అని తెలిపారు. అలాగే అద్భుతమైన స్వాగతం పలికిన సాయినందన్ ముదిరాజ్ మిత్ర బృందం కి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.

## యువజన సమైక్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

స్థానిక ఎస్సై ఎస్ఐ జగన్



**సంస్థాన్ నారాయణపూర , సెప్టెంబర్ 03 (ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల కేంద్రం లోని చౌరస్తా యువజన సమాఖ్య ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, స్థానిక ఎస్సై జగన్ హాజరై ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చౌరస్తా యువజన సమైక్య సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి వరద బాధితులకు

సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెూమియోపతి నివారణ మందులు పంపిణీ



**కామారెడ్డి, సెప్టెంబర్ 03( ప్రభాత సూర్య)** సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల కామారెడ్డిలో సంభవించినటువంటి వరద బాధితులకు ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి సహకారంతో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ హెూమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకాని శివప్రసాద్ వారు పట్టణ కేంద్రంలో వరదలు సంభవించినటువంటి ప్రాంతాలలో సందర్శించి వారికి వారి డాక్టర్ల బృందం తోటి కలిసి హెూమియోపతి నివారణ మందులను పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులకు సహస్ర ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరూ నివారణ మందులు తీసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎటువంటి సమస్య వచ్చిన ప్రజల వద్దకు సాగర ఫౌండేషన్ వస్తుందని ఈ సందర్భంగా వారు మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకాని శివప్రసాద్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ మహేష్ ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరీష్ కోఆర్డినేటర్ సీలివేరు సైదులు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఆర్ బాధితులకు న్యాయం చేయాలి

ఎమ్మార్వో ఆఫీస్ ముందు బాధితులు ధర్నా,వినతి అందజేత




**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 03( ప్రభాత సూర్య ):** ట్రిబుల్ ఆర్ రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేయాలని అఖిల పక్షం రైతు సంఘాల ఆధ్వర్యంలో బాధితులు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఎండిఏ విడుదల చేసిన ప్రకారం రోడ్డు విస్తరణలో రైతులు తమ జీవనాధారం కోల్పోతామని అన్నారు. పాత అలైన్మెంట్ ప్రకారం రోడ్డును నిర్మించాలని కోరారు.సర్వేనెంబర్ చూస్తే ఈ ప్రాంత ప్రజలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు.ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను మార్చాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గణనాథులను దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొన్న...

బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక

నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుని కోరారు. అలాగే తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పవన్ కుమార్, సన్నీ, సంతోష్, ప్రవీణ్, శ్రీనివాస్ చారి, అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, డివిజన్ వాసులు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఇలియానా రీ ఎంట్రీ

గోవా బ్యూటీ ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి%ా% ఇవన్నీ నాకు చాలా ఇష్టం. నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు. అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.




# హారర్ 'కిష్కింధపురి'.. ట్రైలర్ చూశారా?

బెల్లంకొండ శ్రీనివాస్.. కొన్నాళ్ల క్రితం 'భైరవం' సినిమాతో వచ్చాడు. బాక్సాఫీస్ దగ్గర ఆ మూవీ తేలిపోయింది. ఇప్పుడు హారర్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చేందుకు సిద్ధమయ్యాడు. అదే 'కిష్కింధపురి'. సెప్టెంబరు 12న థియేటర్లలోకి సినిమా రానుంది. ఈ క్రమంలోనే ప్రమోషన్స్ చేస్తున్నారు. ఇప్పుడు ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇందులో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ కాగా కౌశిక్ పెగళ్ల దర్శకుడు. ట్రైలర్ బట్టి చూస్తుంటే విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఆకట్టుకుంటున్నాయి. దెయ్యాలపై ఆత్రుత ఉన్నవాళ్లందరినీ ఓ దెయ్యాల భవంతికి తీసుకెళ్లి, దాని వెనకున్న కథేంటి అని చెప్పి ఆ ప్లేస్ చుట్టూ ఓ వాకింగ్ చేయిస్తారు. ఈ ప్రయాణంలో వీళ్లందరూ ఎలాంటి అనుభవాలు ఎదుర్కొన్నారు? చివరకు ఏమైందనేదే కాన్సెప్ట్‌లా అనిపిస్తుంది. ఫైట్స్ లాంటి కమర్షియల్ అంశాలు ఉన్నప్పటికీ.. హైపర్ ఆది, సుదర్శన్ లాంటి వారిలో కామెడీ కూడా చేయించినట్లు ఉన్నారు. ట్రైలర్ చివర్లో అనుపమని దెయ్యంలా చూపించడం, దెయ్యాన్ని ఎదుర్కొనే శక్తిమంతుడిగా హీరోని చూపించడం కాస్త ఆసక్తికరంగా అనిపిస్తుంది.




# వివాదంలో కళ్యాణి ప్రియదర్శన్ సినిమా..

మలయాళ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్, నస్లేన్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'లోకా: చాప్టర్-1 చంద్ర'. డామినిక్ అరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకు దుల్కర్ సల్మాన్ నిర్మించారు. ఈ మూవీ భారీ అంచనాల మధ్య ఆగస్టు 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటూ దూసుకుపోతుంది. ఈక్రమంలో.. 'లోకా' చిత్రంలోని డైలాగ్స్ వివాదాస్పదమైనట్లు పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. క్లైమాక్స్‌లో విలన్ మాట్లాడుతూ..'బెంగళూరుకి చెందిన అమ్మాయిలని పెళ్లి చేసుకోను. ఎందుకంటే వాళ్లు వ్యక్తిత్వం లేనివాళ్లు' అంటూ ఓ డైలాగ్ చెప్పినట్లుగా వార్తలొస్తున్నాయి. అదే కాకుండా ఈ మూవీలో 'దగర్' అనే వాడినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో నెటిజన్లు మూవీ టీమ్‌పై ఫుల్ ఫైర్ అవుతున్నారు. తాజాగా, దుల్కర్ సల్మాన్ ట్విట్టర్ ద్వారా క్షమాపణలు చెప్తూ ఓ నోట్ రిలీజ్ చేశారు. "మా సినిమా 'లోకా చాప్టర్-1 చంద్ర'లోని ఓ డైలాగ్ కర్ణాటక ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని తెలుసుకుని మేము చాలా చింతిస్తున్నాము. ప్రజల మనోభావాలకే మేము మొదటి ప్రాధాన్యత ఇస్తాం. ఈ విషయంలో ఎవరినీ బాధపెట్టే ఉద్దేశం మాకు లేదు. సినిమాలోని వివాదాస్పదనమైన డైలాగ్స్‌కు త్వరలోనే మార్చడం లేదా తొలగించడం చేస్తాము. కన్నడ ప్రజలకు కలిగిన ఇబ్బందికి మేము మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నాము. దయచేసి మా క్షమాపణలు అంగీకరించాలని వేడుకుంటున్నాం" అని రాసుకొచ్చారు.




# ఓటీటీలోకి కన్నప్ప వచ్చేస్తున్నాడు

మంచు ఫ్యామిలీకి ఎంతో ప్రతిష్టాత్మకమైన చిత్రం.. 'కన్నప్ప'. ఈ సినిమా తీయడానికి పుష్కర కాలం క్రితమే సన్నాహాలు మొదలుపెట్టాడు మంచు విష్ణు. కొడుకు కలల సినిమాకు మోహన్ బాబు ఇవ్వాల్సిన సహకారం అంతా ఇచ్చారు. మేకింగ్ ఆలస్యమై.. రిలీజ్ వాయిదాల మీద వాయిదాలు పడి.. చివరికి జూన్ నెలాఖర్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిందీ సినిమా. రూ.200 కోట్లకు పైగా బడ్జెట్ పెట్టి తీసిన ఈ సినిమా తొలి వీకెండ్లో ప్రేక్షకుల నుంచి మంచి స్పందనే తెచ్చుకుంది కానీ.. తర్వాత నిలబడలేక పోయింది. రిలీజ్ ముంగిట ఈ సినిమా ఓటీటీ, శాటిలైట్ హక్కులను సైతం మంచు విష్ణు అమ్మలేదు. కట్ చేస్తే కన్నప్ప రిలీజ్ తర్వాత మిగతా సినిమాల్లా నెల రోజుల్లో ఓటీటీలోకి రాలేదు.విడుదలైన మూడు నెలల తర్వాత కానీ ఆ చిత్రానికి ఓటీటీ డీల్ ఖరారు కాలేదు. హక్కులను ఎంత మొత్తానికి అమ్మారు అన్నది క్లారిటీ లేదు కానీ.. కన్నప్ప స్ట్రీమింగ్ డేట్ మాత్రం వచ్చేసింది. సెప్టెంబరు 4 నుంచి స్ట్రీమింగ్ జెయింట్ అమేజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా డిజిటల్‌గా విడుదల కానుంది. అతిథి పాత్రే అయినప్పటికీ ప్రభాస్ నటించిన సినిమా కావడంతో ఈ సినిమాను థియేటర్లలో మిస్సయిన వాళ్లు ఓటీటీలో చూడాలని ఎదురు చూస్తున్నారు. సినిమాకు యావరేజ్ టాక్ రావడం, క్లైమాక్స్ అద్భుతమని, మంచు విష్ణు కెరీర్ బెస్ట్ పెర్ఫామెన్స్ అని టాక్ వచ్చిన నేపథ్యంలో ఓటీటీలో ఈ సినిమాను ఎంతమంది చూస్తారో వేచి చూడాలి. ఈ రోజుల్లో పెద్ద సినిమాలన్నీ విడుదలకు ముందే డిజిటల్ డీల్స్ ఖరారు చేసుకుంటున్నాయి. కానీ కన్నప్పకు మాత్రం అలా జరగలేదు. అలా అని ఆ సినిమాకు ఆఫర్లు రాలేదని కాదు. విడుదల ముంగిట కొన్ని ఓటీటీ సంస్థలతో అతను సంప్రదింపులు జరిపాడు. ఐతే ఒక ప్రముఖ ఓటీటీ సంస్థ కోట్ చేసిన రేటు నచ్చక.. హిట్టు కొట్టి ఆ తర్వాత డీల్ మాట్లాడతానంటూ ఛాలెంజ్ చేసిన విషయాన్ని విష్ణునే స్వయంగా వెల్లడించాడు. బహుశా అది అమేజాన్ ప్రైమే కావవచ్చేమో. మరి విడుదలకు ముందు వాళ్లెంత కోట్ చేశారో.. ఇప్పుడు ఈ రేటుకు విష్ణు సినిమాను అమ్మాడో?

# అమ్మడు క్రేజ్‌కు ఫ్యాన్స్ ఫిదా

'లోఫర్' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన బాలీవుడ్ బ్యూటీ దిశా పటాని.. తెలుగులో అంతగా గుర్తింపు తెచ్చుకోనప్పటికీ బాలీవుడ్‌లో మాత్రం బ్యాక్ టు బ్యాక్ చిత్రాలు అనౌన్స్ చేస్తుంది. ఇక గతేడాది వచ్చిన 'కల్కి' చిత్రంతో పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు తెచ్చుకుని ఇప్పుడు మరోసారి ప్రభాస్‌తో జత కట్టేందుకు సిద్ధం అయింది. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' చిత్రంలో దిశా పటానీ హీరోయిన్‌గా ఫిక్స్ అయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సినిమాతో బిజీగా ఉంటూనే మరో మూవీలో జాయిన్ అయ్యింది ఈ బ్యూటీ. దిశా పటానీ బాలీవుడ్‌లో విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో ఓ మూవీ చేయబోతుంది. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో షాహిద్ కపూర్ హీరో కాగా.. త్రిప్తి డిమ్రి, నానా పటేకర్, రణదీప్ హుడా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇక ఈ మూవీలో దిశా పటానీ అతిధి పాత్రకు ఎంపిక అయింది. అంతే కాకుండా.. రీసెంట్‌గా షూటింగ్‌లో కూడా జాయిన్ అయినట్లు తెలుస్తుంది. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన న్యూస్ నెట్టింట వైరల్ అవుతుండగా.. బాలీవుడ్‌లో దిశాకు ఉన్న క్రేజ్ చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఫ్యాన్స్.



Printed,
Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.